


# విజయభాను




విశాఖపట్నం, శుక్రవారం 28-06-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 251 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## అందరికీ అందుబాటులో
# నాణ్యమైన విద్య



## ప్రభుత్వ యూనివర్శిటీలను బలోపేతం చేయాలి
### ఏపీ ముఖ్యమంత్రి జగన్

అమరావతి : ఫీజు రియింబర్స్‌మెంట్ వాస్తవిక దృక్పథంతో అమలు చేసినప్పుడే పేద, మధ్యతరగతి పిల్లలు చదువుకోగలుతారని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. నాణ్యమైన విద్య అందరికీ అందుబాటలో ఉంచినప్పుడే భవిష్యత్ తరాలు అభివృద్ది చెందుతాయని, అదే మనం మన భవిష్యత్ తరాలకు ఇచ్చే గొప్ప ఆస్తి అన్నారు. విద్యాశాఖపై సీఎం వైఎస్ జగన్ గురువారం సమీక్ష నిర్వహించారు. విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్‌తో పాటు పాఠశాల, ఇంటర్, ఉన్నత విద్యాశాఖ అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యల సత్వర పరిష్కారంపై అధికారులతో సీఎం చర్చ జరిపారు. పాఠశాలల ఆధునీకరణ, మౌలిక వసతుల పెంపునకు చర్యలపై అధికారులకు సూచనలు చేశారు. అమ్మఒడి పథకం విధివిధానాల రూపకల్పనపై అధికారులతో చర్చించారు. ఇంటర్, ఉన్నత విద్యాశాఖల్లో చేపట్టాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఫీజు రియింబర్స్‌మెంట్ ఫీజులు ప్రతి మూడు నెలలకు ఒకసారి ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

**వీసీల ఎంపికకు తక్షణమే సెర్చ్‌కమిటీలు**

యూనివర్శిటీలలో వీసీల ఎంపికకు తక్షణమే సెర్చ్‌కమిటీలు ఏర్పాటు చేయాలని తరువాయి 2లో..

## విని యోగదారులకు
# నాణ్యమైన విద్యుత్

- వ్యవసాయానికి పగటిపూట తొమ్మిది గంటల విద్యుత్ సరఫరా
- భూగర్భ విద్యుత్ పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు
- ఏపిఈపిడిసిఎల్ చైర్మన్ యండీగా నాగలక్ష్మి సెల్వరాజన్ బాధ్యతల స్వీకరణ



విశాఖపట్నం: విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే తన మొదటి ప్రాధాన్యత అని ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ సి.ఎం.డి. నాగలక్ష్మి సెల్వరాజన్ చెప్పారు. ఏపిఈపిడిసిఎల్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా నాగలక్ష్మి సెల్వరాజన్ గురువారం ఉదయం సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. తనపై నమ్మకంతో ఏపిఈపిడిసిఎల్ సి.ఎం.డి.గా బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డికి ముందుగా కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గృహ, వాణిజ్య, పారిశ్రామిక విద్యుత్ వినియోగదారులకు నిరంతరాయంగా నాణ్యమైన తరువాయి 6లో..


ఏపీఈపీడీసీఎల్ నూతన సీయండీగా బాధ్యతలు స్వీకరించిన నాగలక్ష్మి సెల్వరాజన్‌కు పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఈడీ - వరల్డ్ బ్యాంక్ ప్రాజెక్ట్స్ బి. రమేష్ ప్రసాద్ మరియు సిబ్బంది

## 'విజయ' నిర్మల ఆకస్మిక మృతి



హైదరాబాద్: ప్రముఖ నటి, దర్శకురాలు, కృష్ణ సతీమణి విజయనిర్మల కన్నుమూయడంతో ఆయన కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. గతకొంతకాలంగా అస్వస్థతతో బాధపడుతున్న విజయనిర్మల బుధవారం అర్ధరాత్రి కన్నుమూసిన సంగతి తెలిసిందే. దీంతో ఆస్పత్రి నుంచి ఆమె భౌతికకాయాన్ని నానక్‌రామ్‌గూడలోని ఇంటికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా సినీ పరిశ్రమకు చెందిన పలువురు ఆమె పార్థివదేహానికి నివాళులర్పించారు. విజయనిర్మల భౌతికకాయాన్ని చూసి కృష్ణ, ఆయన సతీమణి ఇందిరా దేవి, తనయుడు నరేశ్ కన్నీరుమున్నీరయ్యారు. మంజుల, మహేశ్‌బాబు, నమ్రతలు పూలమాల తరువాయి 2లో..

## విశాఖ సిటీ పోలీస్ కమిషనర్‌గా ఆర్‌కె.మీనా బాధ్యతల స్వీకరణ



విశాఖపట్నం : విశాఖ పోలీస్ కమిషనర్‌గా, ఐపీఎస్ 1995 బ్యాచ్‌కు చెందిన రాజీవ్‌కుమార్ మీనా గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న సీపీ మహేష్‌చంద్రలడ్డా నుంచి బాధ్యతలు తీసుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. నగరంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు. చోరీల విషయంలో సిబ్బందికి ప్రత్యేక సూచనలు ఇచ్చి తరువాయి 2లో..

## నా మొదటి స్నేహితులు మీరే
### భాజపా గెలుపుతో నాకు మొదట ఫోన్ చేసింది మీరే
### ప్రధాని నరేంద్ర మోదీ
### జపాన్ ప్రధాని షింజో అబెతో సమావేశం



టోక్యో: జీ20 సదస్సు నిమిత్తం గురువారం ప్రధాని నరేంద్ర మోదీ జపాన్ చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఆ దేశ ప్రధాని షింజో అబెతో సమావేశమయ్యారు. ఇరు దేశాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని వారు అనేక విషయాలు చర్చించారని విదేశాంగ శాఖ ప్రతినిధి రవీశ్ కుమార్ వెల్లడించారు. అలాగే ఇరువురి నేతల మధ్య ఆత్మీయ సంభాషణ కూడా జరిగింది. ఈ సదస్సులో భాగంగా మోదీ రెండో సారి బాధ్యతలు చేపట్టిన తరవాత మొదటి సారి ప్రపంచ స్థాయి నేతలతో సమావేశం కానున్నారు.

సమావేశంలో భాగంగా లోక్‌సభ ఎన్నికల్లో భారీ తరువాయి 2లో..

## శాసనసభ నూతన భవనానికి సీఎం కేసీఆర్ భూమిపూజ



హైదరాబాద్: శాసనసభ నూతన భవన నిర్మాణానికి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ గురువారం ఉదయం భూమిపూజ చేశారు. నగరంలోని ఎర్రమంజిల్‌లో రూ.100 కోట్లతో శాసనసభ, మండలి, సెంట్రల్ హాల్‌లను నిర్మించనున్నారు. ప్రస్తుత శాసనసభ భవనం నిజాం కాలం నాటిది కావడంతో ఇప్పటి అవసరాలకు తగ్గట్లుగా నిర్మించాలని నిర్ణయించారు. దీనికి అనుగుణంగా వివిధ ప్రాంతాలను పరిశీలించి.. ఎర్రమంజిల్‌లోని రోడ్లు, భవనాల శాఖ సముదాయాన్ని ఎంపిక చేశారు. భూమిపూజ కార్యక్రమంలో సభాపతి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఈటల రాజేందర్, ఇంద్రకరణ్‌రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు, ప్రశాంత్‌రెడ్డి, ఎంపీ కేశవరావు, హరీశ్‌రావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




## గతంలో అన్నీ కరెక్టే.. ఇప్పుడు అన్నీ అక్రమాలా..!?
### నింద వేయాలనే జగన్ సమీక్షలు
### ఏపీ తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు కళా వెంకట్రావు



అమరావతి: ఎవరిమీదో నింద వేయాలనే అజెండాతోనే సీఎం జగన్ సమీక్షలు చేస్తున్నా ఏపీ తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు కళా వెంకట్రావు ఆరోపించారు. కేంద్రం మార్గదర్శకాల ప్రకారమే విద్యుత్ కొనుగోళ్లు జరిగాయని చెప్పారు. తెదేపా కార్యాలయంలో కళా వెంకట్రావు మీడియాతో మాట్లాడారు. గతంలో వైఎస్ హయాంలోనూ అనేక ఉప సంఘాలు వేశారని.. అప్పుడు అన్నీ సక్రమమే అని రుజువయ్యాయన్నారు. ఇప్పుడు అదే తరహాలో జగన్ విచారణలు అంటున్నారని చెప్పారు. ఇది రాజకీయ కక్ష, అనాలోచిత నిర్ణయం తప్ప మరొకటి కాదన్నారు. ఈ తరహా పునఃసమీక్షలతో పెట్టుబడిదారులు వెనక్కి వెళ్లిపోవడంతో పాటు అభివృద్ధి కుంటుపడుతుందంటూ కేంద్ర ఇంధనశాఖ కార్యదర్శి రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. విద్యుత్ కొనుగోళ్లన్నీ సక్రమమే అని ఆ లేఖలో ప్రస్తావించిన విషయాన్ని కళా వెంకట్రావు వివరించారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సక్రమంగా విద్యుత్ ఇవ్వలేకపోతున్నారని ఆరోపించారు. కొత్త ప్రభుత్వంలో విద్యుత్ కోతలు ఎక్కువ అయ్యాయని తరువాయి 2లో..



# అర్హులకు అన్ని పథకాలు అందాల్సిందే!

## - జిల్లా కలెక్టర్ హరిజవహర్‌లాల్



విజయనగరం : నూటికినూరు శాతం అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందాలని జిల్లా కలెక్టర్ ఎం.హరిజవహర్‌లాల్ అధికారులను ఆదేశించారు. గురు వారం డిఆర్‌డిఎ కార్యాలయంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ అధికారులతో సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచే విధంగా పనిచేయాలన్నారు. పేదలందరినీ బృందాలుగా చేసి పథకాలు అందించాలన్నారు. నిస్వార్థంగా నిజాయితీ ఉద్యోగులు పారదర్శకంగా పథకాల లబ్ధిదారుల ఎంపికలో జాగ్రత్తవహించాలన్నారు. వారి జీవనప్రమాణాలు పెంచాలని తెలిపారు. ఆరోగ్యం, పరిశుభ్రం, పచ్చదనం,పర్యావరణంపై పూర్తి అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో ఐదు మున్సిపాలిటీల్లో 8,365 ఎస్‌హెచ్‌జిలు ఉన్నాయని, అందులో 92వేల 018 మంది సభ్యులున్నారని పేర్కొన్నారు. బ్యాంక్ లింకేజి కింద 2018-19లో 4,577ఎస్‌హెచ్‌జిలకు 3,994 లక్షల రుణాలు అందించాలని లక్ష్యంకాగా 3,263 ఎస్‌హెచ్‌జిలకు 14,458 లక్షలు అందించి గ్రూపులలో 71.29 శాతం రుణాలు అందించడంలో 153.91 శాతం అక్ష్యాన్ని అధిగమించామని తెలిపారు. ఈ ఏడాది అర్హత ఉన్న అందరికి బాంక్ రుణం అందేవిధంగా ప్రణాళిక రూపొందించి పనిచేయాలని సూచించారు. స్వయం ఉపాధి పథకాల కింద వ్యక్తిగతంగా 478 మందికి 716.63 లక్షలు అందించాలని లక్ష్యం కాగా 1063 మందకిఇ 1416.95 లక్షలు అందించి 220 శాతం ఫిజికల్ టార్గెట్ 197.72 శాతం ఫైనాన్షియల్ టార్గెట్ సాధించామన్నారు. 13 గ్రూపులకు 126 లక్షలు అందించాలని లక్ష్యం నిర్ధేశించి ఇప్పటికే 27 గ్రూపులకు 180 లక్షలు అందించామన్నారు. 2019-20 ప్రణాళిక కింద 4600గ్రూపులకు 10310 లక్షలు , వ్యక్తిగత సవయం ఉపాధి పథకాలు కింద 500 మందికి 1000కోట్లు , స్వయం ఉపాధి పథకాల కింద 15 గ్రూపులకు 150 లక్షలు అందించాలని లక్ష్యం నిర్ధేశించా మన్నారు. వైయస్సార్ ఆసరా కింద బొబ్బిలి, నెల్లిమర్ల, పార్వతీపురం,సాలూరు, విజయనగరం మున్సిపల్ పరిధిలో 8365 ఎస్‌హెచ్‌జిలకు 196.28 కోట్లు రుణాలు ఉన్నాయని ఐదు మున్సిపాలిటీల్లో గృహనిర్మాణాలకు 862 మందికి 254.52 లక్షల రుణాలు ఇచ్చామని తెలిపారు. ప్రధానమంత్రి భీమా యోజన కింద గత ఏడాది 1,57,726 మంది నమోదుఅయ్యారని, ఇందులో 818 మంది మృతి చెందారని వారికి క్లైములు చెల్లించామని తెలిపారు. ఈ సమావేశంలో జె.సి.-2 జె.సీతారామారావు, మెప్మా పిడి అనిల్ కుమార్, ఎపిఎంలు, క్షేత్రస్థాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భార్య ఆత్మహత్యకు కారకుడైన భర్తకు జైలు

విజయనగరం: స్థానిక ఒకటవ పోలీసు స్టేషనులో 2015లో నమోదైన వరకట్న వేధింపులు కారణంగా భార్య ఆత్మహత్య కారణమైన కేసులో ప్రధాన నిందితుడికి ఐదు సం॥ల జైలు శిక్ష మరియు రూ॥ ఒక లక్షా 60వేలు జరిమానా విధిస్తూ బుధవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి తీర్పును వెల్లడించారని పట్టణ సిఐ ఎర్రం నాయుడు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే విజయనగరం పట్టణం జొన్నగుడ్డిలో నివాసం ఉంటున్న యర్రంశెట్టి శ్రీనివాసరావు (ముద్దాయి) మరియు అతని కుటుంబ సభ్యులు శ్రీనివాస రావు భార్య అయిన యర్రంశెట్టి శైలజను అదనంగా కట్నం తీసుకొని రావాలని వేధింపు లుకు గురి చేయడం వలన, శైలజ వారి శారీరక, మానసిక వేధింపులకు తాళలేక తన ఇంటిలో ఫ్యానుకు ఉరి వేసుకొని చనిపోయింది. మృతు రాలు తండ్రి రౌతు అప్పారావు ఇచ్చిన ఫిర్యా దుపై విజయనగరం 1వ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టి,ముద్దాయిని అరెస్టు చేసి, అభియోగ పత్రంను దాఖలు చేసినారు. ఈ కేసును అప్పటి సిఐ రెడ్డి శ్రీనివాస రావు నమోదుచేయగా, అప్పటి విజయనగరం డిఎస్పీ పి.వెంకటరత్నం కేసును దర్యాప్తు చేసారు. ఈ కేసు ప్రాసిక్యూషన్‌ను ప్రస్తుత సిఐ ఎర్రం నాయుడు మరియు కోర్టు కానిస్టేబుళ్ళ ప్రత్యేక శ్రద్ధ పెట్టి, కోర్టులో సకాలంలో సాక్ష్యులను ప్రవేశ పెట్టి, నేరాన్ని సాక్ష్యాదారాలతో సహా నిరూపించడంతో నిందితుడు యర్రంశెట్టి శ్రీనివాసా రావుకు జిల్లా న్యాయమూర్తి ఐదు సం॥లు జైలు శిక్ష మరియు రూ॥ లక్ష 60 వేలు జరిమానాను విధించారు. జరిమానాలో రూ॥ లక్షను బాధిత కుటుంబానికి ఇవ్వాల్సిందిగా నిందితుడ్ని ఆదేశిస్తూ తీర్పు వెల్లడించినట్లుగా విజయనగరం 1వ పట్టణ సిఐ ఎర్రంనాయుడు తెలిపారు.

## గుండెపోటుతో మాజీ సర్పంచ్ రాణి మృతి

తాళ్లరేవు : ప్రజాసేవలో తుదిశ్వాస విడిచే వరకూ సేవలందిస్తూ కాకినాడలో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో అకస్మాత్తుగా గుండె పోటు రావడంతో అక్కడికక్కండ కుప్పకూలిపోయారు.కోరంగి సర్పంచ్ దడాల రాణి మృతి చెందడం పలువురిని కలిచివేసింది. గురువారం ఉదయం కాకినాడలో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఒక రోగికి వైద్యం నిమిత్తం సెలైన్స్ ఎక్కిస్తుండగా గత వారం రోజులుగా రోగితో ఉంటూ తన ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా సేవలందించడం, తన ఆరోగ్యం పట్ల వైద్యులు కూడా చెప్పకపోవడంతో ఆమె రక్తపోటు స్థాయి తగ్గిపోవడంతో కళ్లుతిరిగి పడిపోయారు. వైద్యులు పరిశీలించగా అప్పటికే ఆమె మృతిచెందినట్లు నిర్ధారించారు. ఈ విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలియపరిచి, మృతదేహాన్ని ఆమె స్వగ్రామమైన కోరంగికి తరలించారు. మృతురాలి అన్న వచ్చే వరకు అంత్యక్రియలు వాయిదా వేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ఘటన తెలిసిన వెంటనే బంధువులు, అభిమానులు, నాయకులు పెద్ద ఎత్తున తరలి వచ్చి మృతురాలి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

## భక్తిభావం పెంపొందించుకోవాలి

### పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అధీప్‌రాజ్



సబ్బవరం : భక్తిభావం పెంపొందించుకోవాలని పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అధీప్‌రాజ్ పేర్కొ న్నారు. మండల కేంద్రంలో వెలసిన దుర్గాలమ్మ అమ్మవారిప్రతిష్ట కార్యక్రమం గురువారం ఉదయం జరిగింది. సబ్బవరం చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు క్యూలో నిల్చుని భక్తిభావంతో అందరూ పూజలు జరిపితమ తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అధీప్ రాజ్ పాల్గొని దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా అధీప్‌రాజ్ మాట్లా డుతూ భక్తి భావంను అందరూ పెంపొందించుకోవాలని ప్రజలను కోరారు. భక్తితో అమ్మవారిని పూజిస్తే అమ్మవారు కరుణిస్తారన్నారు.అమ్మదయ దలిస్తే మనకు బాగా వర్షాలు కురస్తాయని తద్వారా పంటలు బాగా పండుతాయన్నారు. పంటలు బాగా పండినప్పుడే దేశంలోని ప్రజలుఎంతో సంతోషంగా ఆనందంగా ఉంటారన్నారు. దుర్గమ్మ అమ్మ వారు ఎంతోదయ గల తల్లి అని తమ సంతోషాన్ని వ్యక్తం పరిచారు. ఈ కార్యక్రమంలోబిసి సెల్ అధ్యక్షులు కొటాన రాము, ఎంపిపి గొర్లె ఉమామహేశ్వరరావు, మాజీ ఎంపిపి సబ్బవరపు ముత్యాలనాయుడు, సబ్బవరపు నారాయణ మూర్తి, కొటాన కోటయ్య, తుంపాల అప్పారావు, వనం అచ్చెంనాయుడు, మండల సముద్రం, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాముకాటుకు ముగ్గురు అస్వస్థత



యలమంచిలి : యలమంచిలి మండల పరిధిలో పొలం పనులు చేస్తున్న ముగ్గురు రైతులను పాములు కాటు వేయడంతో అస్వస్థతకు గురైన ముగ్గురిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి సకాలంలో వైద్యసేవలు అందించడంతో ప్రమదం తప్పింది. గురువారం జరిగిన ఈ ప్రమాదాలల్లో పెదపల్లి గ్రామానికి చెందిన కొన చిరం జీవి, ములకలాపల్లి గ్రామానికి చెందిన అన్నం పెద అప్పారావు, దిమిలి గ్రామానికి చెందిన సూర్యకళలు ఉన్నారు. వీరందరికి వైద్యులు సకాలంలో వైద్యసేవలు అందించడంతో ప్రమాదం తప్పింది.

## దోమలపై దండయాత్రపై కళాజాత

గొలుగొండ : దోమలపై దండయాత్రలో భాగంగా గురువారం జోగుంపేట వారపు సంతలో కళాజాత కార్యక్రమం నిర్వహించారు. పాడేరు ఐటిడిఎ ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ కళాజాత కార్యక్రమంలో వై.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. దోమల నివారణకు ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని కోరారు. అలాగే పాటలు, పద్యాలు, రూపేనా ఇళ్ల వద్ద నిల్వ నీరు ఉండరాదని, ఖాళీ కొబ్బరి బండాలు ఉండరాదని తెలిపారు. దోమల నివారణ జరిగితేనే మలేరియా నివారణ జరుగుతుందని దీనిపై ప్రజలు అంతా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

## జులై 6,7,8 తేదిలలో విశాఖలో జరిగే ఏఐటీయుసి జాతీయ సమ్మేళనం జయప్రదం చేయండి - మన్మధరావు



యలమంచిలి : విశాఖపట్నంలో జరిగే ఏఐటీయుసి జాతీ కార్యవర్గ సమావేశాలను జయప్రదం చేయ్యాలని ఏఐటీయుసి జిల్లా డిప్యూటి జనరల్ సెక్టరీ ఎం. మన్మధరావు అన్నారు. గురువారం స్థానిక లైన్‌కొత్తూరులో ఉన్న పొరసరపరాల గౌడన్ వద్ద ఏఐటీయుసి జిల్లా కార్యదర్శి గనిశెట్టి ఏసుదాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జాతీయ సమావేశాల పొస్టర్‌ను విడుధలచేసి అనం తరం మన్మధరావు మాట్లాడుతూ జులై 6వ తేదిన విశాఖపట్నంలో 15 వెల మంది కార్మికలుతో బారీ ర్యాలి భహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని 7, 8 తేదిలలో స్టీల్‌ప్లాంట్ ప్రతినిధులు సమావేశాలు జరుగుతాయని కార్మికలు జయప్రధం చేయ్యాలన్నారు. దేశంలో ప్రప్రధం కార్మిక సంఘం ఏఐటీయుసి ఈ సంవత్సరం అక్టోబర్ 31 కి 100 సంవత్సరాలు పూర్తి అవుతుందని దిన్ని పురష్కరించుకొని సమావేశాలు ఏర్పాటు చేసామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసి జిల్లా ఉపాధ్యక్షులు ఎస్‌కె. రహిమాన్, జాల్లా నాయకులు కె. సింహాద్రి, ఎస్. రమణ, ముఠ కలాసీలు పాల్గొన్నారు.

## బాలల రక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి : జిల్లా ఎస్పీ బి.రాజకుమారి



విజయనగరం: జిల్లాలో బాలలపై జరుగుతున్న లైంగిక దాడులను అరికట్టేందుకు ప్రజల సహకారాన్ని కోరుతూ నేచర్ కొల్లాబ్ అర్గనైజేషన్ ప్రత్యేకంగా రూపొందించిన గోడ పత్రికను జిల్లా ఎస్పీ బి. రాజకుమారి , గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో బాలలపై లైంగిక వేధింపులును అరికట్టేందుకు ప్రతీ ఒక్కరూ బాధ్యత వహించాలన్నారు. ఈ తరహా వేధింపులను నిరోధించేందుకు కఠినమైన చట్టాల వలన విధించే శిక్షలు పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాన్నారు. ఇప్పటికే జిల్లాలో బాలలు, మహిళలుకు రక్షణగా నిలిచే చట్టాలు పట్ల విద్యార్థినులకు అవగాహన కల్పించేందుకు మహిళా రక్షక్, శక్తి బృందాలతో అవగాహన కల్పిస్తున్నామన్నారు. అంతేకాకుండా, కళాశాలలు, పాఠశాలలు, బస్టాప్‌లు, పార్కులు, ముఖ్య కూడళ్ళు వద్ద గుమిగూడే మహిళలు, విద్యార్థినులుకు రక్షణగా నిలిచి, వారు స్వేచ్ఛగా ఫిర్యాదు చేసే వాతావరణాన్ని కల్పిస్తున్నామన్నారు. ఇటువంటి దాడులును అరికట్టేందుకు ప్రజల సహకారం అవసరమని, ఏదైనా సంఘటనల గురించి సమాచారం తెలిస్తే, వెంటనే స్థానికంగా ఉండే పోలీసులకు లేదా పోలీసు వాట్సాప్ హెల్ప్ లైను నంబరు 630989 8989 లేదా డయల్ - 100 లేదా క్రైం స్టాపర్ - 1090కు సమాచారంను అందించా లన్నారు. మహిళలు, బాలల సంరక్షణకు మహిళా, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో చాలా స్వచ్ఛంద సంస్థలు పని చేస్తున్నాయని, వాటి సహకారాన్ని కూడా తీసుకోవాలన్నారు. నేచర్ కొల్లాబ్ అర్గనైజేషన్ కౌన్సిలర్ జి.కె. దుర్గ మాట్లాడుతూ 18 సం॥ల వయస్సు మధ్య పిల్లలు ఎవ్వరైనా నిస్సహాయ స్థితిలో ఉన్నా, బెగ్గింగు చేస్తున్నా, సెక్సువల్ వేధింపులు ఉన్నా 1098కు సమాచారంను అందించాలన్నారు. బాలల సంక్షేమ కమిటీ దృష్టికి తీసుకొని వెళ్ళి, వారి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో నేచర్ కొల్లాబ్ అర్గనైజేషన్ సభ్యులు కె. బంగారు బాబు, జి.ఎస్.వి. కృష్ణారావు, జి. సతీష్ కుమార్, రమణమ్మ పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## అందరికీ అందుబాటులో నాణ్యమైన విద్య

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. 30 రోజుల్లో వీసీలను ఎంపిక చేయాలన్నారు. యూనివర్శిటీల్లోని అన్ని ఖాళీలను ఈ ఏడాది చివరినాటికి భర్తీ చేయాలని అధికారులను ఆదేశించారు. వీసీల ఎంపిక అత్యంత పారదర్శకంగా ఉండాలని, అర్హత, అనుభవం ఉన్నవారినే వీసీలుగా ఎంపిక చేయాలని సూచించారు. ప్రభుత్వ యూనివర్శిటీలను బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. సెంట్రల్ ట్రైబల్ యూనివర్శిటీ, గిరిజన మెడికల్ కాలేజీలను అరకులో ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

వచ్చే విద్యాసంవత్సరం నుంచే కొత్త సిలబస్

ఫీజు రియింబర్స్‌మెంట్ ఫీజులు సమయానికి ఇవ్వడం లేదని, ఏడాది, రెండేళ్లకు ఒకసారి ఇస్తే కాలేజీలు ఎలా బతుకుతాయి అని సీఎం జగన్ అధికారులను ప్రశ్నించారు. ఫీజు రియింబర్స్‌మెంట్ సకాలంలో చెల్లించినప్పుడే పేద విద్యార్థులు చదువుకోగలుతారన్నారు. ప్రతి రెండు మూడు నెలలకు ఒకసారి ఫీజు రియింబర్స్‌మెంట్ ఇచ్చేలా చర్యలు తీసుసుకోవాలని అధికారులను ఆదేశించారు. పాఠ్యప్రణాళిక మెరుగుపరచడానికి కమిటీ వేయాలని సూచించారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచే మార్పు చేసిన సిలబస్ అమల్లోకి రావాలన్నారు. శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీ పనుల పూర్తికి, ఒంగోలులో ట్రిపుల్ ఐటీ ఏర్పాటుకు సీఎం జగన్ ఆమోదం తెలిపారు.

## నా మొదటి స్నేహితులు మీరే

విజయాన్ని దక్కించుకున్న ప్రధాని మోదీకి షింజో అబె అభినందనలు తెలిపారు. భారత్‌లో పర్యటించడం ఇప్పుడు తనవంతని, దాని కోసం ఎదురు చూస్తున్నానని తెలిపారు. జపాన్ ప్రధానికి మోదీ కృతజ్ఞతలు తెలుపుతూ.. తాను ఎన్నికల్లో విజయం సాధించిన తరవాత ఫోన్ చేసి, శుభాకాంక్షలు తెలిపిన మొదటి వ్యక్తి అబేనని ఈ సందర్భంగా గుర్తుచేశారు. నాకు ఫోన్‌లో శుభాకాంక్షలు తెలిపిన భారతదేశపు మొదటి స్నేహితులు మీరే. మీరు, జపాన్ ప్రభుత్వం నాకు ఇచ్చిన ఆత్మీయ స్వాగతానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని మోదీ వెల్లడించారు. జపాన్‌లోని ఒసాకాలో జూన్ 28, 29 తేదీల్లో జీ20 సదస్సు జరగనుంది.

## గతంలో అన్నీ కరెక్టే.. ఇప్పుడు అన్నీ అక్రమాలా..!?

విమర్శించారు. గతంలో చంద్రబాబు అధికారంలోకి వచ్చీరాగానే విద్యుత్ లోటును అధిగమించి నిరంతరాయ విద్యుత్‌కి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. తెదేపా హయాంలో విద్యుత్‌శాఖ అనేక అవార్డులు సాధించిందన్నారు. ఎలాంటి అక్రమాలు లేనందునే అనేక విద్యుత్ విజయాలు అందుకున్నామని కళా స్పష్టం చేశారు.

## విశాఖ సిటీ పోలీస్ కమిషనర్‌గా ఆర్‌కె.మీనా బాధ్యతల స్వీకరణ

చోరీలు జరగకుండా చూస్తానన్నారు. అదేవిధంగా ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను పాటిస్తూ తమ పరిధిలో ఎటువంటి సమస్యలున్నా నేరుగా ఫిర్యాదులు స్వీకరిస్తానని తెలిపారు. అత్యాధునిక పరిజ్ఞానంతో అభివృద్ధి చెందుతున్న విశాఖ నగరంలో సైబర్ నేరాలపైకూడా ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. నగరంలో అధికంగా ఉన్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు చేపడతానని పేర్కొన్నారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బంది ఆయనను మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛాలందజేసి అభినందనలు తెలిపారు.

## మహిళలపై హత్యాచారాలు నిషేధించాలి



విశాఖపట్నం : రామానాయుడు స్టూడియోస్ విశాఖపట్నంలో సన్ మీడియా వర్క్స్ బేనర్ పై నూతన చిత్రం పూజా కార్యక్రమంతో ప్రారంభమైనది. ఈ చిత్రాన్ని సీహెచ్ వీఎస్ఎస్ సత్యనారాయణ నిర్మిస్తుండగా గజపతి శ్రీనివాసు దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సందర్భంగా నిర్మాత సత్యనారాయణ మాట్లాడుతూ, సమాజిక అంశలతో కూడిన కధాంశంతో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు.

దర్శకుడు గజపతి శ్రీనివాసు మాట్లాడుతూ, సమాజంలో మహిళలపై జరుగుతున్న హత్యలు, హత్యాచారాలు వాటిపై సోషల్ మీడియా ప్రభావం వంటి కధాంశంతో చిత్రాన్ని తెరకెక్కిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ చిత్రాన్ని విశాఖపట్నం నగరంతో పాటు హైదరాబాద్, బెంగుళూరు ప్రాంతాల్లో షుటింగ్ జరుపుతున్నట్లుగా తెలిపారు.

ఈ చిత్రానికి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ గంటా స్వామి వ్యవహరిస్తున్నారు.

ఈ కార్యక్రమంలో మిరాకిల్ బిల్డర్స్ అధినేత రవికుమార్, సీనియర్ కో-డైరెక్టర్ రాజేష్ సినిమా కెమెరమెన్ సురేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ వాలంటీర్ల నియామకాలకు వెసులబాటు కల్పించాలి

### ఒబిసి మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.త్రిమూర్తులు

నాతవరం : గ్రామ వాలంటీర్ల నియామకాలకు కొంత వెసులబాటు కల్పించాలని ఒబిసి మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.త్రిమూర్తులు కోరారు. గురువారం ఒబిసి నాయకుల ఆధ్వర్యంలో నాతవరం డిప్యూటి తహశీల్దార్ మురళీధర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా త్రిమూర్తులు మాట్లాడుతూ విశాఖపట్నం రూరల్ జిల్లాలో గల గ్రామ పంచాయతీలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామ వాలంటీర్ల నియామకం జులై 5వ తేదీ వరకు నమోదు చేసుకోవాలని అనుమతి ఇచ్చిందన్నారు. అయితే నర్సీపట్నం నియోజకవర్గంలో గొలుగొండ, నాతవరం మండలాల్లో ఒబిసిలు, అగ్రవర్ణాలు 90శాతంకు గాను 10 శాతం గిరిజనులు నివసిస్తున్నారన్నారు. మండలంలోని సరుగుడు, కెవి.శరభవరం, చమ్మచింత, మాధవనగరం పంచాయతీలుగా పూర్వం నుండి ఎస్టీ రిజర్వుడ్‌గా ఉన్నాయన్నారు. మాధవనగరం, చమ్మచింత పంచాయతీలో 90 శాతం దళితులు, ఒబిసిలు, అగ్రవర్ణాలు, మైనార్టీ వర్గాలు వారు నివసిస్తున్నారని, సుమారు 2వేలకు పైగా జనాభా ఉన్న గ్రామ పంచాయతీలకు కేవలం 12 మంది వాలంటీర్లను నియమించడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. గిరిజనులు తక్కువగా ఉన్న గ్రామాల్లో అక్షరాస్యులు ఒకరిద్దరు ఉన్న పంచాయతీలలో గ్రామ వాలంటీర్ల నియామకాలు 90 శాతం మిగిలిపోతుందన్నారు. ఈవిషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఒబిసిలకు, అగ్రవర్ణాలకు, దళితులకు గ్రామ వాలంటీర్లుగా దరఖాస్తు చేసుకోవడానికి వెసులబాటు కల్పించాలని కోరారు.

వినతిపత్రం అందించిన వారిలో మండల కిసాన్ మోర్చ నాయకులు పోలుపర్తి సూరిబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు గొంప సత్యనారాయణ పాల్గొన్నారు.

## సామాజిక సేవే లక్ష్యం

యలమంచిలి రూరల్ : సామాజిక సేవే లక్ష్యంగా స్వచ్ఛంధ సంస్థలు పని చేయాలని మనం చారిటబుల్ ట్రస్టు కార్యదర్శి కెఎన్‌డి.ప్రసాద్ అన్నారు. యలమంచిలి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సంస్థ తరపున ప్రతీ సంవత్సరం పేద విద్యార్థులకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. తమ సేవా కార్యక్రమాలకు దాతలు సహకరించాలని కోరారు. సంస్థ సభ్యుడు గరగ నవీన్ ఆర్థిక సహాయంతో పుస్తకాల పంపిణీ చేసిన ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి సురేష్ ఇతర సభ్యులు పాల్గన్నారు.

# గీతంలో ప్రపంచ మైక్రోబయోమ్ దినోత్సవం



సాగర్‌నగర్ : మానవ శరీరంతో పాటు వృక్షాలు, జంతువులు, ఆవరణ వ్యవస్థలో ఉండే సూక్ష్మ జీవరాశుల ప్రాధాన్యతను గుర్తిస్తూ జరిగే ప్రపంచ మైక్రోబయోమ్ దినోత్సవాన్ని గురువారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌లో నిర్వహించారు. మైక్రోబయాలజీ మరియు ఫుడ్‌సైన్స్ టెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిమ్‌సర్ మైక్రోబయాలజీ పరిశోధకురాలు ప్రొఫెసర్ పి.హేమా ప్రకాష్ పాల్గొని మానవ ఆరోగ్యంలో మైక్రోబయోమ్‌ల పాత్ర అనే అంశంపై ప్రసంగించారు. సూక్ష్మజీవరాశులలో కొన్ని శరీరానికి ఏ విధంగా మేటు చేస్తాయో వివరంచారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎమ్.శరత్ చంద్రబాబు, మైక్రోబయోలజీ- ఫుడ్ సైన్స్ టెక్నాలజీ విభాగం అధిపతి ప్రొఫెసర్ ఆర్.జ్ఞానప్రసూన తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# వాల్తేరు డివిజన్ రైల్వే సమస్యలు పరిష్కరించేందుకు కృషిచేయాలి



వాల్తేరు డివిజన్ రైల్వే సమస్యలపై ...సంబంధిత అధికారులతో ..మాట్లాడి ప్రయాణికులు ఇబ్బందుల్ని తొలగించే విధంగా ..చొరవ చూపాలని ఆంధ్రప్రదేశ్ టూరిజం శాఖ మంత్రి శ్రీ వీ శ్రీనివాస రావు గారిని కలిసి కోరడం జరిగింది..

ఈ రోజు 27 గురువారం ఆయన స్వగృహంలో రైల్వే అధికారులు చేస్తున్న నిర్లక్ష్యం ..గత ఎన్నో నెలలుగా స్పందించకపోవడం ..ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్న సౌకర్యాలు కలిపించకపోవడం ..బడ్జెట్లో కేటాయించిన నిధులు సౌకర్యాలను ..ఇతర రాష్ట్రాల తరలించుకుపోవడం ...ఇక అధికారులు తీవ్ర వైఫల్యం ..మొదలైన విషయాలపై ..అధికారు లపై ప్రజల తరపున ఒత్తిడి తీసుకురావాలని ..ముఖ్యమంత్రి ద్వారా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కలిసి విజ్ఞాపన పత్రం ఇవ్వడం జరిగింది

..ఈ కార్యక్రమంలో విజెఎఫ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు ..విద్యుత్ ఉద్యోగుల సంఘం నాయకులు ఈ. పోలాకి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# నేటి నుండి అప్పన్న దర్శనం వేళలు మార్పు



సింహాచలం :సింహాద్రి నాథున్ని దర్శనం వేళలు నేటినుండి జూలై 10 వ తారీఖు వరకు సాయంత్రం 6 తరువాత దర్శనములు లభించవు రోజురోజుకూ పెరుగుతున్న భక్తులు వాహనాలు అవసరాల రీత్యా సింహగిరి ఘాట్ రోడ్డు వ్యూ పాయింట్ వద్ద రోడ్డు విస్తరిస్తున్న కారణంగా విస్తరణ పనులు జరుగుచున్న కారణంగా భద్రతరీత్యా సాయంత్రం 6 తరువాత రోడ్డును మూసివేస్తున్న కారణంచే వాహనాలు మరియు భక్తులను అనుమతించరు స్వామివారి ఆరాధన అనంతరం రాత్రి 7 గం లకు ఆలయం మూసివేసేదెరు కావున భక్తులకు 7 తరువాత దర్శనములు లభించవని ఈ ఓ కె .రామచంద్రమోహన్ తెలియజేసారు .

# ఎర్రచందనం టిస్యూకల్చర్‌పై గీతం పరిశోధనా ప్రాజెక్టు

సాగర్‌నగర్ : దక్షిణ భారత దేశంలోని అటవీ ప్రాంతాలలో ఒకప్పుడు విస్తారంగా లభించి నేడు అంతరించిపోయే దశకు చేరిన ఎర్రచందనం అడవులను తిరిగి వృద్ధి చేయడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ భారీ పరిశోధనా ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం సైన్స్‌అండ్ ఇంజనీరింగ్ రీసెర్చి బోర్డు (సెర్బ్) ఈ పరిశోధనా ప్రాజెక్టు నిర్వహణ బాధ్యతను గీతం బయోటెక్నాలజీ విభాగానికి అప్పగించింది. దీనికి సంబంధించిన ప్రాజెక్టు నిర్వహణ ప్రతులను గీతం యుజిసి వ్యవహారాల మరియు పరిశోధనా విభాగం డైరక్టర్ ప్రొఫెసర్ సి.హెచ్.రామకృష్ణ గురువారం జరిగిన కార్యక్రమంలో ప్రాజెక్టు ప్రిన్సిపల్ ఇన్‌వెస్టి గేటర్ డాక్టర్ నసీమ్ అక్తర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్రచందనం అడవులను అక్రమంగా నరికివేసి యురప్, చైనా, జపాన్ తదితర్ దేశాలకు తరలించడం వల్ల అడవులు అంతరించి పోయే దశకు చేరాయన్నారు. దీనిని పునరుద్ధరించడం అసాధ్యంగా మారడంతో టిస్యూకల్చర్ విధానంలో ప్రయోగశాలలో కణజాల వృద్ధి చేసి ఆంధ్రప్రదేశ్ అటవీశాఖకు అందజేయాలన్నది ప్రాజెక్టు ఉద్దేశ్యమన్నారు.దీని ద్వారా అడవుల పునరుద్ధరణ, గిరజనులకు ఆర్ధిక సహాయం అందగలదని పేర్కొన్నారు. కార్యక్రమంలో గీతం సైన్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్, బయోటెక్నాలజీ విభాగం అధిపతి ప్రొఫెసర్ షేక్ కాశింబీ తదితరులు పాల్గొన్నారు.

# మరో కాణిపాకంగా విరాజిల్లుతున్న చోడవరం స్వయంభూ విఘ్నేశ్వరుడు



చోడవరం : రాష్ట్రంలో పేరెన్నికగల స్వయం భూ దేవాలయాలల్లో విశాఖ జిల్లా చోడవరంలో పురాణ చరిత్ర కలిగిన స్వయంభూ విఘ్నేశ్వరాలయం మరో కాణిపాకంగా దినదినాభివృద్ధి చెందుతూ, భక్తుల విశ్వాశాన్ని చూరగొంటుంది. సుమారు 200 యేళ్లకుపైగా చరిత్ర కలిగినటువంటి ఈ ఆలయంలో తలచిన కార్యాలన్నింటిని స్వామి నెరవేర్చుతారని, భక్తులు ఇక్కడ వినాయకుడ్ని కార్యసిద్ధి గణపతిగా పిలుస్తారు. చోడవరం పట్టణంలో సుమారు 800 యేళ్లకు పూర్వం గంగా సమేత గౌరీశ్వర స్వామి ఇక్కడ స్వయం భూ గా వెలసియున్నారు. ఇదే ప్రాంతంలో విఘ్నేశ్వరుడు కూడా స్వయం భూగా వెలసి, తండ్రి తనయులు ఇక్కడి భక్తుల కోర్కెలు నెరవేరుస్తున్నారు. విశాఖ జిల్లాకు సుమారు 50 కిలోమీటర్ల దూరంలో చోడవరం పట్టణం నడిబొడ్డులో గల ఈ ఆలయంలో స్వామి వార్ని దర్శించేందుకు జిల్లా వాసులతోబాటు సుదూర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు ఇక్కడకు తరలి వస్తుంటారు. దీంతో ఈ ప్రాంతమంతా నిత్యం రద్దీగా ఉంటుంది. ఇక్కడ ఆలయంలో వేకువ జాము నుండి పురషసూక్త విధానంలో నిత్య పూజలతోబాటు ప్రతీ బుధవారం స్వామివార్కి పంచామృతములతో అభిషేకములు నిర్వహిస్తారు. అలాగే శుద్ద చవితి, బహుళ చవితి నాడు భక్తులచే సామూహికంగా లక్ష్మీ గణపతి హెూమం నిర్వహిస్తుంటారు.

అలాగే ప్రతీ నెల ఆఖరి ఆదివారం పేదలు, భక్తులకు అన్నదానం నిర్వహిస్తుంటారు. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ఈ ఆలయాన్ని ప్రత్యేకంగా గుర్తించింది. బాల గణపతి సంఘం ఆధ్వర్యంలో స్వామి వారి ఉత్సవాలు, ఇతర సేవ కార్యక్రమాలు ఇక్కడ విశేషంగా నిర్వహిస్తుండంతో ఆలయం భక్తుల మనస్సును చూరగొంటుంది.



ఎస్సీ కార్పొరేషన్ ఇడిగా శాంతి లక్ష్మిని బాధ్యతలు చేపట్టిన తరువాత నవ్యాంధ్ర ప్రదేశ్, ఎస్టీ, బీసీ, క్రిష్టియన్ మైనారిటీ వెల్ఫేర్ డైవలప్‌మెంట్ అసోసియేషన్‌గా గంటాడ శంకరరావు ఆమెను కలిసి వినతిపత్రం సమర్పించారు. అసోసియేన్ మహిళా ప్రతినిధులు మున్న.. లక్ష్మీపూజ, రవిరత్నం, కమిటీ కార్యతర్శి తదితరులు ఆమెను పూలమాల వేసి అక్షినందనలు తెలపారు. ఈ కార్యక్రమంలోట ప్రకాష్, శాంతకుమారి, కుమారి, సురేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రి వర్యుల బొత్స సత్యనారాయణకు ఘనస్వాగతం పలికిన- కె.కె.రాజు



విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి వర్యులుగా బొత్స సత్యనారాయణ ప్రమాణస్వీకారం చేసి గురువారం తొలిసారిగా విశాఖపట్నం విమానాశ్రయంకు విచ్చేసిన శుభసందర్భంగా వారికి విమానాశ్రయం నుండి ఊర్వశి, తాటిచెట్లపాలెం, అక్కయ్యపాలెం, 4పట్టణ పోలీస్ స్టేషన్,గురుద్వార్, సత్యం జక్షన్, ప్రతి జక్షన్ వద్ద మహిళలు మంగళ హారతులతో,గజమాలతో సత్కరించి బైక్ ర్యాలీగా ఘనస్వాగతం పలికిన విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ కె.కె.రాజు పార్టీ రాష్ట్ర,పార్లమెంట్, సిటీ, కమిటీ నాయకులు,మాజీ కార్పొరేటర్లు,వార్డు అధ్యక్షులు,సీనియర్ నాయకులు,అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు, కార్య కర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఎలియాన్స్ ఎయిర్ ఏ టీ ఆర్ 72

***- విమాన సర్వీసులను పునరుద్ధరించాలి***

***- విశాఖ ఎంపీ ఎంవివి సత్యనారాయణ***



విశాఖపట్నం : ఆర్థిక రాజధానిగా ఎదుగుతున్న విశాఖ నుంచి విజయవాడకు ప్రస్తుతమున్న విమాన సర్వీసు లను మరింత పొడిగిం చాలని విశాఖ ఎంపీ ఎంవివి సత్యనారాయణ గారు కేంద్ర పౌర ,విమానయాన శాఖ అమాత్యులు హరదీప్ సింగ్ పూరి గారికి విన్నవించారు. విశాఖ నుంచి రాజధాని అమరావతికి నిత్యం రద్దీ నెలకొంటున్న నేపథ్యంలో ఈ విషయంపై పార్లమెంట్ లో ఆయనను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ప్రస్తుతం ప్రయాణికుల డిమాండ్ బాగున్న ఎలియాన్స్ ఎయిర్ ఏ టీ ఆర్ 72 విమాన సర్వీసులను పునరుద్ధరించాలని ఆ పత్రం లో పేర్కొన్నారు. ఇప్పటికే ఇక్కడ సర్వీస్ లను జూలై16 నుంచి రద్దుచేసి, హైదరాబాద్ నుంచి మైసూర్,గోవా,కొచ్చి, మంగళూరు ప్రాంతాలకు ఆ సర్వీస్ లను నడపాలని చూస్తోందన్నారు.అయితే 24 గంటల అంతర్జాతీయ విమాన రాకపోకలు ఉన్న, వరల్డ్ క్లాస్ ఎయిర్పోర్ట్ ఐన విశాఖ నుంచి రాజధానికి తాకిడి పెరుగుతున్న ప్రస్తుత తరుణంలో ఉత్తరాంధ్ర నుంచి నిత్యం రాజధాని ప్రాంతానికి వెళ్లే ప్రజాప్రతినిధులకు ఇబ్బంది తలెత్తనున్నదని ఆ లేఖలో ఆయన ప్రస్తావించారు.ఈ విషయం పై సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఎం పీ కోరారు.

# కోదండ రామునికి విల్లు, బాణములు బహుకరణ



ములగాడ: జీవీఎంసీ 48 వ వార్డు పరిధి రామకృష్ణాపురంలో శ్రీ కోదండ రామాలయంలో కొలువై ఉన్న రాములవారికి అమెరికాలో ఉంటున్న అనసూరి దంపతులు గురువారం కేజీ వెండితో చేయించిన విల్లు బాణములను గౌరీ సేవా సంఘం పెద్దల సమక్షంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు గావించి స్వామివారికి సమర్పించారు దీంతో పాటు సీతమ్మ వారికి కూడా వస్త్రాలను సమర్పించి అనంతరం ప్రసాద వితరణ చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కాండ్రేగుల వెంకటరమణ దాడి సత్యనారాయణ టిడిపి చిన్న కుమార్ మహిళలు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు





*68వార్డ్ గోపాలపట్నం ఇండోర్ స్టేడియం నందు విశాఖ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యుడు గణబాబు చేతులు మిదిగా స్వాధ్యాయ యోగ విద్య ట్రైనింగ్ సెంటర్ ను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గణబాబు మాట్లాడుతూ రోజూ యోగ చేయడం వలన ఆత్మవిశ్వాసం పెరుగుతుందని , ఆరోగ్య రీత్యా యోగ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు యోగాలో ప్రతిభ కనబరిచిన చిన్నారులను అభినందించారు.*

*ఈ కార్యక్రమంలో టీడీపీ వార్డ్ అధ్యక్షుడు సత్తిరాజు , యోగ మాస్టర్ బుజ్జి కొల్లి అప్పారావు , రమేష్ మొదలగున్నవారు పాల్గొన్నారు.*

# కౌమారుల జీవితాల్లో వెలుగులు నింపాలి




ములగాడ: మల్కాపురం సెంట్ ఆన్స్ డిగ్రీ కళాశాలలో పీర్ లీడర్ల అభినందన సభ గురువారం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ ప్రేమ ముఖ్యఅతిథిగా పాల్గొని బాలికల వ్యక్తిగత పరిశుభ్రత శారీరక మానసిక మార్పులు గురించి అదేవిధంగా బాలల అక్రమ రవాణాల గురించి విద్యార్థినిలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వేయించిన జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ పి ఎస్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఈనెల 25 నుండి 26 తేదీల్లో వరకు ఆంధ్ర విశ్వవిద్యా లయంలో జాతీయ సేవా పథకం జిల్లాస్థాయి ఫిర్ లీడర్ల శిక్షణా శిబిరం ప్రారంభం అవుతుందని ఈ కళాశాల నుంచి 11 మంది ఫిర్ లీడర్ల హాజరై శిక్షణ పొందుతారు ఆమె అన్నారు అనంతరం ఈ శిక్షణకు హాజరైన ఇంద్రజ భవాని తేజస్విని శ్రీ కావ్య పలువురు విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందించి సత్కరించారు.


**రక్షణ మంత్రిత్వ శాఖ**

**నావల్ డాక్‌యార్డు, విశాఖపట్నం**

**(టెలిఫోన్: 0891 2816491, 6304 ఫ్యాక్స్: 0891 2816731)**

**ఇ-టెండరు ప్రకటన**

కోటింగ్ నెం. **హెచ్‌ఆర్‌టిడి/8305/ఐటి/2019-20**

1. ఎన్‌డి(వి) పర్సనల్ కొరకు వివిధ "ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ" కోర్సులపై శిక్షణ నిర్వహించుట కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంటు ద్వారా డిజిటల్‌గా సీలు చేసిన టెండర్ల కోరుచున్నారు.

2. ఇ-టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైటు: WWW.DEFPROC.GOV.IN నుంచి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ధరావత్తు జమ క్రింద **రూ. 25,000/-**లకై ఏదేని జాతీయ బ్యాంకు నుంచి తీసిన డిమాండ్ డ్రాఫ్టును ఆఫ్‌లైను డాక్యుమెంటుతో జతచేసి పంపవలెను.

3. ఆఫ్‌లైను సీలు చేసిన టెండర్లు **"ఎమ్‌హెచ్‌ఆర్‌టిడి"** అన్ని మార్కు చేసి నేవల్ డాకుయార్డు విశాఖపట్నం యొక్క విజయ్‌నగర్ గేటు వద్ద గల బాక్సులో వేయుటగాని లేదా ఈ కార్యాలయానికి **08 జూలై 19 (1830 గం.లు)** లోపు చేరేలా రిజిష్టరు పోస్టు ద్వారా పంపగలరు.

**డిజిఎమ్ (హెచ్‌ఆర్‌ఎం)**

**davp 10702/11/0074/1920**

# విజయభాను

## సంపాదకీయం

### భారత్ అప్రమత్తంగా ఉండాలె

ప్రధాని నరేంద్ర మోదీ అధికారానికి వచ్చినప్పటి నుంచి గమనిస్తే- ఈ నాలుగున్నరేండ్ల కాలంలో దక్షిణాసియా దేశాలకు సంబంధించి, విదేశాంగ విధానంలో ఘోర వైఫల్యాలు ఎదురయ్యాయి. కానీ ఇటీవల మాల్దీవులు, శ్రీలంక దేశాల పరిణామాలు మాత్రం ఊరట కలిగిస్తున్నాయి. శ్రీలంకలో న్యాయస్థానం తీర్పు మూలంగా ప్రజాస్వామ్యానికి గండం తప్పింది. ప్రధా ని రణిల్ విక్రమసింఘే మళ్ళా ప్రధాని పదవి చేపట్టగలిగారు. సరిగ్గా ఇదే సమయంలో మాల్దీవులలో ప్రజాస్వామ్యబద్ధంగా విజయం సాధించిన దేశాధ్యక్షుడు మహమద్ సోలిహ్ తన తొలి విదేశీ పర్యటనలో భాగంగా భారత్ సందర్శించారు. మాల్దీవులను ఇటీవలివరకు నిరంకుశంగా పాలించిన యమీన్ భారత్‌కు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ చైనాకు మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల నిర్మాణాన్ని అప్పగించాడు. దీంతో మాల్దీవుల వంటి చిన్నదేశం మూడు బిలియన్ డాలర్ల మేర చైనాకు బాకీ పడి అప్పుల్లో కూరుకుపోయింది. దేశం సంక్షోభంలో పడిపోయింది. సౌదీ అరేబియా తదితర దేశాల నుంచి అప్పులు తేవడానికి ప్రయత్నించింది. ఈ లోగా ఇటీవల జరిగిన ఎన్నికల్లో యమీన్ పరాజయం పాలై భారత్‌కు అనుకూలంగా ఉండే సోలిహ్ విజయం సాధించారు. మొదటి పర్యటనగా భారత్ వచ్చిన సోలిహ్‌కు సౌహార్ద స్వాగతం లభించింది. భార త్ 1.4 బిలియన్ డాలర్ల ఆర్థిక తోడ్పాటు అందించడానికి సుముఖత వ్యక్తం చేసింది. హిందు మహా సముద్రంలో వాణిజ్య నౌకల సురక్షిత ప్రయాణానికి, భద్రతా కారణాల రీత్యా మాల్దీవులకు అత్యంత ప్రాధాన్యం ఉన్నది. మాల్దీవుల్లో ప్రజాస్వామ్యశక్తుల విజయం భారత్‌కు కలిసి వచ్చింది. సోలిహ్ భారత పర్యటన మూలంగా రెండు దేశాల మధ్య మైత్రి మరింత బలపడ్డది.

శ్రీలంక పరిణామాలు అక్కడ ప్రజాస్వామ్యవ్యవస్థ కుదుటపడుతున్నదని సూచిస్తున్నాయి. చైనా మద్దతు గల రాజపక్సే దేశాక్షుడిగా ఉన్నప్పుడు నిరంకుశ పాలన సాగింది. దీంతో ప్రతిపక్షాలు, అధికారంలోని ఆయన వ్యతిరేకులు ఏకమై ఆయనను గద్దె దింపారు. కానీ ఇటీవల దేశాధ్యక్షుడు సిరిసేన మైత్రిపాల రాజపక్సేతో కుమ్మక్కై ప్రధాని పదవి నుంచి రణిల్ విక్రమసింఘేను తొలిగించడంతో సంక్షోభం తలెత్తింది. సిరిసేన అతివేగంగా పావులు కదిపి విక్రమ సింఘే స్థానంలో రాజపక్సేను ప్రధానిగా నియమించారు. కానీ కుతంత్రాలన్నీ భగ్నం చేస్తూ పార్లమెంటులో విక్రమ సింఘే మెజార్టీ నిరూపించుకోగలిగారు. విక్రమ సింఘే పార్లమెంట్ రద్దును న్యాయస్థానంలో సవాలు చేశారు. న్యాయస్థానం పార్లమెంట్ రద్దు రాజ్యాంగం ప్రకారం చెల్లదని స్పష్టంచేసింది. దీంతో దేశాధ్యక్షుడు సిరిసేన దిగిరాక తప్పలేదు. పార్లమెంట్‌లో మెజారిటీ నిరూపించుకున్న విక్రమసింఘేను మళ్ళా ప్రధాని స్థానంలో కూచోపెట్టక తప్పలేదు. రాజపక్సే అధికారానికి వస్తే ప్రజాస్వామ్య వ్యవస్థ కుప్పకూలిపోయేది. దేశవ్యాప్తంగా మళ్ళా ముఠాలు తలెత్తుతాయనే భయాందోళనలు ఏర్పడ్డాయి. కానీ పార్లమెంటరీ వ్యవస్థ, న్యాయవ్యవస్థ బలంగా ఉండటంతో సంక్షోభం కొద్దిరోజుల్లోనే సమసిపోయింది.

బంగ్లాదేశ్‌లో ఈ నెల చివరలో ఎన్నికలు జరుగుతున్నాయి. ప్రధాని హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్ పట్ల తీవ్ర వ్యతిరేకత ఉన్నది. కానీ అధికారపక్షం ప్రతిపక్షాలను తీవ్రంగా అణిచివేసినప్పటికీ ప్రజలు ఏ పార్టీని ఎన్నుకుంటారనేది చెప్పలేం. భారత్ అక్కడ ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడుతూ, తద్వారా చైనా ప్రభావాన్ని కట్టడి చేయాల్సింది. కానీ భారత్ అవామీ లీగ్ వైపే ఎక్కువగా మొగ్గుచూపుతున్నది. మిగతా పక్షాల్లో భారత వ్యతిరేకత పేరుకుపోయింది. ఎన్ని కల అనంతర పరిస్థితి ఎట్లా ఉంటుందో తెలువదు. నేపాల్ కూడా చైనా పెట్టుబడులను ఆహ్వానిస్తూ భారత వ్యతిరేకతను ప్రదర్శిస్తున్నది. చైనా శ్రీలంకలోని హంబంతోట రేవుతో సహా భారత్ సమీప దేశాల్లో ఉధృతంగా వన్ బెల్ట్ అండ్ వన్ రోడ్ ప్రాజెక్టులు చేపడుతూ ఆయా దేశాలను అప్పుల పాలు చేస్తున్నది. పాకిస్థాన్‌లో 60 బిలియన్ డాలర్ల మేర నిర్మాణాలు చేపట్టి అప్పు లు మిగిలించింది. పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లో కూడా నిర్మాణాలు చేపట్టింది. మలేషియా చైనా ఉచ్చునుంచి బయటపడే మార్గాలు అన్వేషిస్తున్నది. మాల్దీవులు, శ్రీలంక దేశాల్లో భారత్ ప్రభా వం కన్నా అక్కడి ప్రజల చైతన్యం, వ్యవస్థ పటిష్టత వల్ల ప్రజాస్వామ్యం బతికి బట్టకట్టింది. ఈ రెండు దేశాలు భౌగోళిక రాజకీయాల నేపథ్యంలో భారత్‌కు అత్యంత ప్రాధాన్యం కలవి. చైనా దక్షిణాసియా దేశాల్లో చేపడుతున్న వన్ బెల్ట్ అండ్ వన్ రోడ్ పేర చేపడుతున్న ప్రాజెక్టులు, వాటి పర్యవసానాల పట్ల భారత్ అప్రమత్తంగా ఉండాలె. దక్షిణాసియా దేశాల్లో ప్రజాస్వామ్య వ్యవస్థలు పాదుకునే విధంగా తోడ్పడటం ద్వారా నిరంకుశ శక్తులను కట్టడి చేయాలె.

## ప్రతిచోటా కాపలా ఉండలేం : హోం మంత్రి



అమరావతి: రాష్ట్రంలో వరుసగా జరుగుతున్న రాజకీయ దాడులు, విధ్వంసాలపై ఏపీ హోం మంత్రి మేకతోటి సుచరిత స్పందించారు. గుంటూరులో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మీడియాతో మాట్లాడుతూ... దాడులు జరిగే ప్రతి చోటా కాపలా ఉండలేమని వ్యాఖ్యానించారు. దాడులకు గురైనవారు ఫిర్యాదు చేస్తే తప్పకుండా నిందితులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. దాడులు జరగాలని తాము కోరుకోవట్లేదని, రాజకీయ దాడులపై కఠినంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి కూడా చెప్పారని హోం మంత్రి గుర్తు చేశారు.

## కర్ణాటకలో హై అలర్ట్..

దొడ్డబల్లాపుర: కర్ణాటకలో అనుమానిత ఉగ్రవాదిని అదుపులోకి తీసుకోవడం కలకలం రేపింది. రాష్ట్ర రాజధాని బెంగళూరుకు 600కిలోమీటర్ల దూరంలో ఉన్న దొడ్డబల్లాపుర పట్టణంలో ఒక అనుమానితుడిని ఎన్ఐఏ అధికారులు గురువారం అదుపులోకి తీసుకొన్నారు. పట్టుబడిన వ్యక్తిని బంగ్లాదేశ్ జాతీయుడిగా గుర్తించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆ రాష్ట్ర హోంమంత్రి ఎంబీ పాటిల్ మీడియాతో మాట్లాడుతూ.. ఈ విషయమై తాను సీఐడీ అధికారులతో సమావేశమైనట్లు తెలిపారు. భద్రతా ప్రమాణాల దృష్ట్యా రాష్ట్రవ్యాప్తంగా హైఅలర్ట్ ప్రకటించినట్లు వెల్లడించారు. ఈ విషయం జాతీయ విచారణ సంస్థ (ఎన్ఐఏ) పరిధిలో ఉడటంతో ఇంతకు మించి తానేం మాట్లాడలేనని తెలిపారు. దర్యాప్తు సంస్థకు అన్నివిధాలా సహకరిస్తామని చెప్పారు.

## వివేకా హత్యకేసు నిందితులకు బెయిల్

కడప: తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో నిందితులకు బెయిల్ మంజూరైంది. హత్య కేసులో సాక్ష్యాలు తారుమారు చేశారనే అభియోగంపై అరెస్టయిన ఎర్ర గంగిరెడ్డి, కృష్ణారెడ్డి, ప్రకాశ్‌కు పులివెందుల న్యాయస్థానం గురువారం బెయిల్ మంజూరు చేసింది. వివేకానందరెడ్డి హత్య కేసులో ఈ ముగ్గురూ అరెస్టై 90 రోజులు పూర్తికావడంతో న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది. దాదాపు మూడు నెలలైనా ఈ కేసులో నిందితులపై పోలీసులు ఛార్జిషీట్ దాఖలు చేయకపోవడం గమనార్హం.

## భారతదేశ కరాటే టీంలో సమత క్రీడాకారుడు



విశాఖపట్నం : సమత కళాశాలలో BCA ద్వితీయ సంవత్సరం చదువుతున్నటువంటి యశ్వంత్ అను క్రీడాకారుడు, భారతదేశం తరుపున ఆడునటువంటి కరాటే జట్టుకు ఎంపిక అవ్వడం జరిగింది.

ఇటీవల జరిగినట్టువంటి జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి పోటీల్లో, యశ్వంత్ తన అద్భుతమైన ప్రదర్శన చూపించి బంగారు పతకాలు కైవసం చేసుకున్నడు. మరియు, ఇటీవల జరిగిన ఆంధ్రవిష్వకలపరిశత్, ఇంటర్ యూనివర్సిటీ పోటీలలో కూడా తనదైన ప్రత్యేక పాత్ర పోషించడం జరిగింది. ఇందులో బాగంగా, భారతదేశపు కరాటేజట్టుకు ఎంపికైనట్టువంటి సందర్భముగా కళాశాల ప్రిన్సిపాల్ మరియు E.C మెంబర్ విజయ రవీంద్ర శ్రీనివాస్ కీడాకారుడ్ని సన్మానించడం జరిగింది. అనంతరం, ప్రిన్సిపాల్ మరియు జు.జ మెంబర్ విజయ రవీంద్ర గారు మాట్లాడుతూ, భారతదేశం తరుపున మంచి ప్రతిభను కనబరిచి, ఆసియా పోటీలకు కూడా ఎంపిక కావాలని ఆకాంక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ వెంటకీస్వరావు, మరియు అధ్యాపకులు, నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థులు పాల్గొని అభినందనలు తెలియజేశారు.

## సిగిరెట్ల నిషేధం కాదు.. నియంత్రణ కావాలి..

విశాఖ సిటీః ఇ-సిగిరెట్ల మీద పూర్తి స్థాయి నిషేధానికి బదులు నియంత్రణలు అవసరమని నొక్కి చెప్పిన భారతదేశంలో ఎలక్ట్రానిక్ నికోటిన్ డెలివరీ సిస్టమ్స్ పంపిణీ, అమ్మకం, వాణిజ్యం మరియు తయారీ మీదవిధించిన పూర్తి స్థాయి నిషేధాన్ని వ్యతిరేకించడంతో పాటు ఆ విషయాల్లో నియంత్రణలు తీసుకురావలసిన అవసరాన్ని తెలియజేస్తూ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ (జూాఖు) తరపున ప్రభుత్వానికి బుధవారం ఒక లేఖను అందజేశారు. పరిశోధన ఫలితాలు మదింపు చేసిన తర్వాత, ఇ-సిగిరెట్లతో ప్రమాదాలు మరియు ప్రయోజనాలను ప్రస్తావిస్తూ, వాటికి సంబంధించి కఠినమైన మరియు పారదర్శక నియంత్రణలు రూపొందించడానికిఅనేక అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలు ఒక పటిష్టమైన ప్రణాళికతో ముందుకు వచ్చిన విషయాన్ని జూాఖు తన లేఖలో పేర్కొంది. ఎలక్ట్రానిక్ స్మోకింగ్ పరికరాలను డ్రగ్స్ మరియు కాస్మటిక్స్ చట్టం పరిధిలో డ్రగ్స్ విభాగంలో చేర్చడంతో పాటు ఆ విభాగంలోని మిగిలిన ఉత్పత్తులను నిషేధించినట్టుగానే ఇ-సిగిరెట్లను కూడా పూర్తిగా నిషేధిస్తూ ఆరోగ్య మంత్రిత్వ శాఖ అధికారపూర్వకంగా ప్రతిపాదించిన నేపథ్యంలో, జూాఖు ఈ లేఖ రాసింది. అధికారిక వర్గాల ప్రకారం, దేశంలో ఔషధాలకు సంబంధించిన సాంకేతికత అంశాలకు సంబంధించి ప్రభుత్వానికి సలహాలు ఇచ్చే అగ్రశ్రేణి సలహా సంఘంగా ఉన్న డ్రగ్ టెక్నికల్ అడ్వైజరీ బోర్డ్ ద్వారా ఈ ప్రతిపాదనకు ఆమోదం కూడా లభించింది.

## వినోదం మాట్లాడే వారికి సరియైన సమయం

న్యూ ఢిల్లీ : సురక్షిత నికోటిన్ ఉత్పత్తుల పాత్ర మీద దృష్టి పెట్టే ఏకైక అంతర్జాతీయ సదస్సుగా ప్రఖ్యాతి చెందిన 6వ గ్లోబల్ ఫోరమ్ ఆన్ నికోటిన్‌లో ఈ సంవత్సరం 70కి పైగా దేశాల నుంచి 650 మంది ప్రజా ఆరోగ్య నిపుణులు, విద్యావేత్తలు, పరిశ్రమ ఎగ్జిక్యూటివలు మరియు కన్జూమర్ అడ్వకేట్లు పాల్గొన్నారు. నికోటిన్ మరియు దాని ఉపయోగానికి సంబంధించి వేగంగా అభివృద్ధి చెందుతున్న సైన్సుని పరీక్షించిన నేపథ్యంలో, ఈ సంవత్సరం ఈ సదస్సు కోసం ఇట్స్ టైమ్ టూ టాక్ అబౌట్ నికోటిన్ (నికోటిన్ గురించి మాట్లాడడానికి ఇదే సరైన సమయం)' అనే నేపథ్యం ఎంచుకున్నారు. తగినన్ని ప్రమాణాలు మరియు నియంత్రణలతో కొత్త నికోటిన్ ఉత్పత్తుల ఉపయోగం కోసం ఒక విధాన ప్రణాళిక రూపొందించడం గురించి ఈ సదస్సులో చర్చించారు.

## కవి సమయం

### 'లేవండి... మేల్కొనండి...'

జాతిని మేల్కొల్పి
జన్మించి
మనిషికి మూఢ విశ్వాసం
ప్రభల శత్రువని
మనసుని బలహీనపరచే
వినాశనకారి అని తెల్పి
వీటిని అధిగమింప
దివ్య ఉపనిషత్తులను
ఆశ్రయించమని
ప్రభోధించి
స్పందించే హృదయం
ఆలోచించే మెదడు
సహాయ పడే గుణం
యువతకు ప్రధమ లక్షణమని
ఓ... నా ధీర వత్సలారా...
లేవండి... మేల్కొనండి...
మహత్కార్యాలు సాధించడానికే
మనం జన్మించామని
యువకులను సంఘటిత పరచడానికి
తాను జన్మించానని
ఎలుగెత్తి చెప్పిన
మార్గదర్శకుడు
వివేకానందుడు.

...రచయిత
ఆర్.శంకర్

## పంచాంగం

మాసం : జ్యేష్ఠ; తిథి : ఏకాదశి తె.3.48; అశ్విని ఉ.6.54; సా.వ.4.57ల 6.37

శుక్రవారం 28-06 -2019

**మేషం** : విద్యార్థులకు హడావుడి, తొందరపాటు తగదు. పెద్దల సల హాను పాటించండి మీ గౌరవాన్ని నిలబెట్టుకుంటారు. రాబడికి మించిన ఖర్చులు తప్పనిసరి చెల్లింపులు వల్ల ఆటుపోట్లు తప్పవు. మీ సంతానం ఉన్నత విద్యల కోసం కొత్తకొత్త ప్రణాళికలు రూపొందిస్తారు. అవివాహితుల్లో నూత నోత్సాహం చోటుచేసుకుంటుంది. **వృషభం:** ఆర్థిక లావాదేవీలు, వ్యాపారాలు సంతృప్తికరంగా సాగుతాయి. ఇతరుల ముందు వ్యక్తిగత విషయాలు వెల్లడించడం మంచిది కాదని గమనించండి. బంధువుల రాకతో గృహంలో సందడి కానవస్తుంది. విద్యార్థుల మొండివైఖరి ఎంతో చికాకు కలిగిస్తుంది. హామీలు, మధ్యవర్తిత్వాలకు దూరంగా ఉండటం మంచిది. **మిథునం** : ఉద్యోగస్తులకు పైఅధికారుల నుంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. వాహనం నడుపునపుడు మెళకువ అవ సరం. బంధుమిత్రులతో సఖ్యత నెలకొంటుంది. స్త్రీలకు ఆరోగ్యపరమైన సమ స్యలు తలెత్తుతాయి. ప్రభుత్వ కార్యక్రమాలలోని పనులు వాయిదా పడతాయి. రాజకీయ నాయకుల పర్యటనల్లో ఇబ్బందులు ఎదుర్కొనక తప్పదు. **కర్కాటకం** : ప్రేమికుల మధ్య అభిప్రాయ భేదాలు తలెత్తుతాయి. ప్రయాణాలు చికాకు పరుస్తాయి. కొబ్బరి పండ్లు, పూల నిత్యావసర వస్తు వ్యాపారులకు స్టాకిస్టులకు కలిసిరాగలదు. హుందాగా మెలిగి అందరినీ ఆకట్టుకుంటారు. బంధువులతో సంబంధాలు మెరుగుపడతాయి. విద్యా సంస్థలలోని ఉపాధ్యా యులకు ఒత్తిడి అధికంగా ఉంటుంది. **సింహం** : ఉపాధ్యాయులకు యాజమాన్యం ఒత్తిడి అధికం. ప్రముఖుల కలయిక సాధ్యం కాదు. ఆహార వ్యవహారాల్లో మెలకువ వహించండి. అపరిచిత వ్యక్తులు తప్పుదారి పట్టించేం దుకు యత్నిస్తారు జాగ్రత్త వహించండి. మీ ప్రమేయం లేకున్నా మాటపడవలసి వస్తుంది. వైద్య రంగాల వారికి అన్ని విధాల కలిసిరాగలదు. **కన్య** : ఉపాధ్యా యులకు, మార్కెటింగ్ రంగాల వారికి ఒత్తిడి అధికమవుతుంది. అనుకోకుండా పాత బాకీలు వసూలవుతాయి. వ్యాపారాల్లో కొత్తకొత్త పథకాలతో కొనుగోలుదార్లను ఆకట్టుకుంటారు. బంధువుల నుంచి సమస్యలు తలెత్తుతాయి. స్త్రీలకు అయిన వారి నుంచి ఒక ముఖ్య సమాచారం అందుతుంది. **తుల** : హుందాగా మెలిగి అందరినీ ఆకట్టుకుంటారు. విద్యా సంస్థలోని వారికి ఒత్తిడి, తిప్పట అధికం. నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాలకు ప్రోత్సహం లభిస్తుంది. విదేశాల్లోని అభిమానుల క్షేమసమాచారం ఆందోళన కలిగిస్తుంది. విద్యార్థులకు ఒత్తిడి, విశ్రాంతి లోపం వంటి చికాకులు ఎదురవుతాయి. **వృశ్చికం** :కుటుంబీకులతో కలిసి విందు వినోదాల్లో పాల్గొంటారు. చెల్లింపులు, చెక్కుల జారీలో జాగ్రత్త. దంపతుల మధ్య అకారణకలహం, చికాకులు తలెత్తుతాయి. ప్రియతములతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగ బాధ్యతల్లో తప్పిదాలు దొర్లే సూచనలు ఉన్నాయి. దళారులు, బోగస్ సంస్థల పట్ల అప్రమత్తంగా ఉండాలి. **ధనుస్సు** : స్త్రీలకు తల కళ్లు నరాలకు సంబంధించిన చికాకులు అధిక మవుతాయి. కోర్టు వాజ్యాలు ఉపసంహరించుకుంటారు. మీ అతిథి మర్యాదలు అందరినీ సంతృప్తిపరుస్తాయి. నిరుద్యోగులకు ఉపాధి పథకాల్లో క్రమంగా నిలదొక్కు కుంటారు. చిన్ననాటి పరిచయస్తులను కలుసుకుంటారు. ఉమ్మడి వెంచర్లు, లీజు, ఏజెన్సీలకు అనుకూలం. చిన్నతరహా పరిశ్రమలలో వారికి శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. క్రయ విక్రయాలు సామాన్యం. **మకరం** : సహోద్యోగుల సాయంతో ఒక సమస్య నుంచి బయటపడతారు. రుణాల కోసం అన్వేషిస్తారు. స్త్రీలకు నరాలు, కళ్లు దంతాలకు సంబంధించిన సమస్య లెదురవు తాయి. మీ సంతానం మొండివైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. ప్రముఖుల కలయిక ప్రయోజనకరంగా ఉంటుంది. ఆలయాలను సందర్శిస్తారు. **కుంభం** : కుటుంబ ఆర్థిక విషయాలు గోప్యంగా ఉంచండి. పొదుపు చేయాలన్న ఆలోచన ఫలించదు. హోటల్, కేటరింగ్ రంగాల్లో వారు పనివారితో ఇబ్బందులు ఎదుర్కొంటారు. స్త్రీలకు పరిచయాలు, వ్యాపకాలు అధిక మవుతాయి. బ్యాంకు పనుల్లో జాప్యం వల్ల ఇబ్బందులెదుర్కొంటారు. దూర ప్రయాణాలు అను కూలిస్తాయి. స్వర్ణకారులు, బంగారు వ్యాపారులకు పని వారలతో చికాకులు తప్పవు. **మీనం** : గృహంలో ప్రశాంతత నెల కొంటుంది. రోజువారీ ఖర్చులే ఉంటాయి. పొదుపు పథకాలపై దృష్టిసారిస్తారు. సంబంధాలు, పరి చయాలు బలపడతాయి. పనులు నెమ్మదించినా అనుకున్న విధంగా పూర్తి చేస్తారు. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణం క్షేమం కాదు. సంతానం చదువుల పట్ల మరింత శ్రద్ధ వహించాలి.

## ఈనెల 28న బంద్ విజయవంతం చేయాలి

### జిల్లా కన్వీనర్ లొడగల అచ్చిబాబు

భీమునిపట్నం : ఎబివిపి ఆధ్వర్యంలో ఈనెల 28న జరగబోయే బంద్ ను విజయవంతం చేయాలని జిల్లా కన్వీనర్ లొడగల అచ్చిబాబు అన్నారు. ఆనందపురం గాయత్రీ డిగ్రీ కళాశాలలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్య పటిష్టం చేయాలని,కార్పోరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలు విద్యా వ్యాపారాన్ని అరికట్టాలనీ, ప్రభుత్వ పాఠశాలలలో మౌళిక వసతులు కల్పించాలని తదితర అంశాలపై ఈ బంద్ నిర్వహించనున్నట్లు తెలిపారు.

అంతేకాకుండా అమ్మ ఒడిని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు పటిష్టంగా చేయడమేకాకుండా కార్పోరేట్ పాఠశాల లపై ఉక్కు పాదం మోపాలనీ చెప్పారు. కెజి నుంచి పిజి వరకు బ్రాండ్ పేరుతో జరుగుతున్న విద్యా వ్యాపారం ను అరాకట్టాలనీ తెలిపారు. పేరెంట్స్ కమిటీ, ఫీజు రెగ్యులేటరీ కమీషన్ ఏర్పాటు చేయాలని అన్నారు.జిఓ నంబర్ 1 ని ఉల్లంఘిస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. అంతే కాకుండా విద్యాహక్కు చట్టం ఈ విద్యాసంవత్సరమే ఏర్పాటు చేయాలని, పేద విద్యార్థులకు 25% సీట్లు కేటా యించాలనీ, అంతేకాకుండా ఖాళీగా ఉన్న డిఇఓ, ఎం.ఇఓ, డిఎస్.సి పోస్టులను వెంటనే భర్తీ చేయాలని తదితర డిమాండ్లు తో బంద్ నిర్వహించనున్నట్లు చెప్పారు.

## క్షయ నివారణ అధికారిని డాక్టర్ వసుంధర టిబి యూనిట్ సందర్శన

భీమునిపట్నం: భీమిలి లో గల టిబి యూనిట్ కి గురువారం జిల్లా క్షయ నివారణ అధికారిని డాక్టర్ వసుందర తనిఖీ చేసారు. అలాగే అత్యాధునిక మిషన్ ఆర్ టి పి సి అర్ ని సందర్శించి రిపోర్ట్స ని రికార్డ్ ని తనిఖి చేసారు అలాగే టి బి యూనిట్ లో మూడువందల మంది క్షయ వ్యాధి రోగుల రికార్డు లను పరిశీ లించి వారికీ అందవలసిన సౌకర్యాలు అందు తున్నాయో లేదో రికార్డులను పరిశీ లించారు. ప్రతీ నెల మూడవ శుక్రవారం ప్రతీ పిహెచ్‌సిలో అమలు చేయమని అదేశిం చారు. అనంతరం ఎన్ ఆర్ ఐ మెడికల్ కాలేజ్ కోర కమిటీ మీటింగ్ లో పాల్గొని క్షయ వ్యాధి నివారణకు సూచనలు ఇచ్చారు, ఆర్ తాళ్ళవలస పి హెచ్ సి,అనంధపురం పి హెచ్ సి లను తనిఖీలు చేశారు. సూపరెండెంట్ సిద్దార్ధ కుమార్ ఆద్వ ర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో టి బి కో ఆర్డినేటర్ వేణు సిబ్బంది పాల్గొన్నారు.

## బుజ్జి కుటుంబానికి గోపి చేయూత



పరవాడ: పరవాడ మండలంలోని గొర్లివాని పాలెం పంచాయితి పరిధిలో చింతల గొర్లివాని పాలెంలో ఇటీవల మాసవరపు బుజ్జి అనా రోగ్యంతో మృతిచెందారు. వారి కుటుంబ సభ్య రాలు అయిన మాసవరపు అమ్మాజీ కి స్థానిక వైస్సార్సీపీ నాయకులు గొర్లి గోపి గురువారము 10000 రూపాయలు ఆర్థికసాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గొర్లి ఎరుకు నాయుడు, పైల వెంకటరమణ గొర్లి శ్రీనివాస రావు, రెడ్డి మురళి, రామారావు పాల్గొన్నారు.

## 18 మండలాల్లో ప్రచార ఐక్యవేదిక కమిటీలు ఏర్పాటు

### జిల్లా అధ్యక్షులు జక్కు నరసింహమూర్తి

నర్సీపట్నం : సమాచార హక్కు ప్రచార ఐక్యవేదిక మండల కమిటీలు జిల్లాలో ఇప్పటికి 18 మండలాల్లో ఏర్పాటు చేయడం జరిగిందని సమాచార హక్కు ప్రచార ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు జక్కు నరసింహమూర్తి అన్నారు. గురువారం నర్సీపట్నంలో రాష్ట్ర కమిటీ సభ్యులు దొండా చిన అప్పారావుతో కలిసి ఆయన మాట్లాడారు. నర్సీపట్నం మున్సిపాలిటీ, మండల కమిటీలను రద్దు చేయడం జరిగిందని, త్వరలోనే సమావేశం ఏర్పాటు చేసి నూతన కమిటీలను ఎంపిక చేయడం జరుగుతుంద న్నారు. ఆర్‌టిఐ యాక్టు అమల్లో అధికారులు తగిన శ్రద్ధ చూపించి దరఖాస్తుదారులకు గడువులోగా సమాచారం అందించాలని కోరారు. కమిషనర్ కార్యాలయం అమరావతిలో నూత నంగా ఏర్పాటు చేసి కార్యాలయం పనులు ప్రారంభించారన్నారు. సమాచారం అందని వారు ఎవరైనా కమిషనర్ ఆర్‌టి యాక్టు అప్పీల్ చేయాలని కోరారు. ఈ నెంబర్లకు 8008117393, 9494147811లో వివరాలు పొందాలన్నారు.

## వరిసాగుపై శిక్షణ కార్యక్రమం

గొలుగొండ : ప్రాంతీయ వ్యవసాయ పరి శోధనా స్థానం అనకాపల్లి వారిచే గొలుగొండ గ్రామంలో గురువారం వరిసాగులో మేలైన యాజమాన్య పద్ధతులపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ సమ్మిళిత అభివృద్ధి పథకం ఆచార్య ఎన్‌జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో మండల స్థాయిలో రైతు ఉత్పత్తిదారుల సంస్థ సభ్యులకు నిర్వహించిన ఈ శిక్షణా కార్యక్రమంలో 40 మంది రైతులకు అవగాహన కల్పించారు. శాస్త్రవేత్త (ప్లాంట్‌బేడింగ్) డాక్టర్ కె.మధుకుమార్ మాట్లాడుతూ ఖరీఫ్‌కు అనువైన వివిధ వరి రకాలు, వాటి గుణగణాలను వివరించారు. ఆర్‌జిఎల్‌కు ప్రత్యామ్నాయంగా ఎంద్ర, బీమ, అమర, క్షీరరకాలను, స్వల్ప మధ్యమాలిక రకాలైన వరం, శ్రీదృతి, తరంగిణి, పుష్యమి రకాలను నీటి సదుపాయం ఉన్న ప్రాంతాల్లో సాగు చేయవచ్చునని తెలిపారు. ప్రధాన శాస్త్ర వేత్త(ఎంటమాలజి) డాక్టర్ ఆర్.సరిత మాట్లా డుతూ వరి సాగులో ఆశించే పురుగులు వాటి సమగ్ర యాజమాన్యం గురించి వివరించారు

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

## సామాజిక తనిఖీ ప్రజావేదిక నేడు

దేవరాపల్లి : మండలంలోని 27 గ్రామ పంచాయితీలలో చేపట్టిన ఉపాధి హామీ పనులపై చేసిన సామాజిక తనిఖీ ఫలితాలను చర్చించేందుకు ఈ నెల 28 న సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఉపాధి హామీ పథకం ఏపిఓకె.తిరుపతిరావు ఒక్క ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం మండల ప్రజ పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో ఉదయం 10 గంటలకు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ఉపాధి హామీ పథకం జిల్లా ఆదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ మల్లికార్జనరావు హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామ పంచాయతీల ప్రజాప్రతినిధుల, ఉపాధి పీల్డ్ అసిస్టెంట్లు, సంబంధిత అధికారులు హాజరు కావాలని తిరుపతిరావు కోరారు.

## విజయనిర్మల మృతికి
# టిఎస్సార్ సంతాపం

విశాఖపట్నం : ప్రముఖ నటి, దర్శకురాలు విజయనిర్మల మృతి పట్ల రాజ్యసభ సభ్యులు టి.సుబ్బరామిరెడ్డి సంతాపం తెలిపారు. నటిగా, దర్శకురాలిగా, నిర్మాతగా సినీ రంగంలో విజయనిర్మల విశిష్ట సేవలందించి ప్రేక్షకుల మన్ననలు పొందారని టిఎస్సార్ పేర్కొన్నారు. విజయనిర్మల మృతి సినీ రంగానికి తీరని లోటు అని అన్నారు. విజయనిర్మల ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్ధిస్తూ... ఆమె కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గతంలో విశాఖలో టిఎస్సార్ కళాపీఠం ద్వారా విజయనిర్మలను ఘనంగా సత్కరించి అవార్డును ప్రదానం చేసిన సందర్భాన్ని టిఎస్సార్ గుర్తు చేసుకున్నారు.

## పెద్దాపురం ఎస్సైగా
## వెలుగుల సురేష్ బాధ్యతల స్వీకరణ



పెద్దాపురం : పెద్దా పురం ఎస్సైగా వెలు గుల సురేష్ గురువారం ఉదయం 9.45 నిముషాలకు పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ సమస్యల పరిష్కారం, అసాంఘీక కార్యకలాపాలను అరికట్టడం వంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలు పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని తెలిపారు. ఉద్యోగ రీత్యా ట్రైనీగా జగ్గంపేటలోను, ఆ తరువాత ఎస్సైగా గండేపల్లి, మండపేట (టౌన్), రాయవరం, పెదపూడి స్టేషన్లలో విధులు నిర్వహించానని, గురువారం పెద్దాపురంలో బాధ్యతలు స్వీకరించానని సురేష్ తెలిపారు.

**CHANGE OF NAME**

I, MOGAL KALEEMULLA
S/o. Mogal Sameehulla,
Residing at
44-34-47/3C,
Nandagiri Nagar,
Akkayyapalem,
Visakhapatnam, AP
do hereby declared that
changed my old name
MOGAL KALEEMULLA
to new name
MOGHAL KHALIMULLAH
S/o. Shamiulla Moghal
I request all to consider
my name
MOGHAL KHALIMULLAH
S/o. Shamiulla Moghal

**సర్టిఫికేట్ పోయినది**

బొర్రా నికేష్ రాజ్,
S/o. బొర్రా శాంతామూర్తి,
అను నేను ఈనెల 26వతేదీన 104
ఏరియా నుండి ఆర్టీసీ కాంప్లెక్స్‌కు
వెళ్తుండగా మార్గం మధ్యలో నా
యొక్క ఒరిజినల్ ఇంటర్మీడియట్
టీసీ సర్టిఫికేట్ పడిపోయినది.
దొరికిన వారు ఈ క్రింది అడ్రస్‌కు
తెలియజేయగలరు.
బొర్రా నికేష్ రాజ్,
S/o. బొర్రా శాంతామూర్తి,
డోర్ నెం: 38-19-133/2,
గౌతమి గార్డెన్స్, మర్రిపాలెం, విశాఖపట్నం.
సెల్ : 7382378276

**CHANGE OF NAME**

I, PATINA SRINIVASA RAO
S/o. Patina Adinarayana
Residing at
39-33-76/5,
MIG:140, Vuda Colony
Madhavadhara,
Near Community Hall,
Visakhapatnam, AP
do hereby declared that
changed my old name
PATINA SRINIVASA RAO
to new name
PATRUNI SRINIVASA RAO
I request all to consider
my name
PATRUNI SRINIVASA RAO

**CHANGE OF NAME**

I, CHOPA APPALANARASAMMA
W/o. Chopa Lakshmana Rao,
Residing at
22-117-1/31,
Dayal Nagar,
Pedagantyada,
Visakhapatnam, AP
do hereby declared that
changed my old name
CHOPA APPALANARASAMMA
to new name
SAPPA APPALANARASAMMA
W/o. Sappa Lakshmana Rao,
I request all to consider
my name
SAPPA APPALANARASAMMA
W/o. Sappa Lakshmana Rao

**In the Hon'ble Court of the VII Addl.
Senior Civil Judge at Visakhapatnam.
O.S 170/18**

**Between :**
**Koda Dhana Sekhar ...Plaintiff**
**And:**
**Mariana Bhaskar Rao ...Defendant**

**NOTICE**

**To,**
**Mariana Bhaskar Rao, S/o Suri East Coast Railway**
**EMP No: 14187 Sr.TP operating**
**R/o. D.No.58-2-38/1, Shyam Nagar, Marripalem,**
**Visakhapatnam-530018.**

Please take notice that the above named plaintiff has instituted the above suit against you. Your hereby summoned to appear in the above court in person, or through a pleader duly instructed and the matter stands posted to **16/07/2019 at 10.30 AM** for your appearance. in default of your appearence on that day the suit will be heard and determined in your absence basing on the material availble in the court.

**Yours faithfully**
**K.Demudu(Babu)**
**Advocate**
**D.No.38-4-54, Maharani street**
**Marripalem**
**Visakhapatnam-530 018**
**Cell No: 99480 90824.**

Visakhapatnam
Dt:26/6/19

## చినగొల్లలపాలెం గ్రామంలో
# స్వచ్ఛ భారత్ చేపట్టిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు






సబ్బవరం : మండల కేంద్రంలో మేజర్ పంచాయితీలో భాగమైన చిన గొల్లలపాలెం గ్రామంలో గురువారం ఎన్ఎస్ఎస్ క్యాంపు -2 విద్యార్థులు స్వచ్ఛ్ భారత్ కార్యక్రమం చేపట్టారు. సింగపల్లి రామకృష్ణ ఆధ్వర్యంలో డిగ్రీకళాశాల విద్యార్థులు చిన గొల్లలపాలెం గ్రామంలో యుపి స్కూల్ దగ్గర నుండికిలోమీటర్ వరకు పిచ్చి మొక్కలను తొలగించారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్త చెదారాన్ని తొలగించారు. ఈ సందర్భంగా సిపియం మండల నాయకురాలు యు.సత్యవతి మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. గ్రామంలో నీరు నిల్వ ఉండ కుండా చూసుకోవాలన్నారు. నీరు నిల్వ ఉంటే దోమలు వ్యాపిస్తా యన్నారు. ఎప్పటి కప్పుడు పిచ్చి మొక్కలను తొలగించాలన్నారు. ఎన్ఎస్ఎస్ క్యాంప్-2 ఆఫీసర్ షర్మిళశ్రీ మాట్లాడుతూ చినగొల్లలపాలెం గ్రామాన్ని దత్తత గ్రామంగా ఎంచుకున్నామన్నారు. మా విద్యార్థులతో గ్రామాన్ని స్వచ్ఛ్ భారత్ దిశగా తీసుకు వెళతామన్నారు.

7రోజులు పాటు ఇదే గ్రామంలో యాక్టివిటీస్ చేస్తామన్నారు. ప్రతీరోజు గ్రామస్థులకు వివరిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో పి.రామకృష్ణ, పి.పైడి రాజు చిట్టి నాయుడు, యు.రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గ్రామ దేవతల పండగలు

### - ఎమ్మెల్యే బూడికి ఘన సన్మానం



దేవరాపల్లి : మండలంలోని నాగయ్యపేటలో దుర్గాలమ్మ ,సీతంపేటలో పరదేశమ్మ గ్రామ ఒడ్డు పండగలు గురువారం ఘనంగా జరిగాయి .దీనితో ఇరు గ్రామంలో సంబరాలు అంబరాన్ని అంటాయి. ఉదయం ఆయా గ్రామంలో భక్తులు భక్తి శ్రద్ధలతో అమ్మవారి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఎమ్మెల్యేగా బూడి ముత్యాలనాయుడు గెలిస్తే గ్రామ దేవతలకు మొక్కలు తీర్చుతామని గ్రామ పెద్దలు నిర్ణయించుకున్నారు .ఈ మేరకు ఎమ్మెల్యే బూడి సమక్షములో వారు తమ మొక్కులను చెల్లించారు ,ఈ సందర్భంగా ఆయా గ్రామాలకు వచ్చిన ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే బూడి కి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు .గ్రామ దేవతల ఆలయాలను దర్శించుకొని ఆయన ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను వారు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, వరదపురెడ్డి సింహచలం నాయుడు ,కర్రి సత్యం, బురే బాబురావు, మాజీ సర్పంచు జామి లక్ష్మి, మహా లక్ష్మి ,వంటకు శ్రీను ,గాడి సూర్యనారాయణ, అదిరెడ్డి సూర్యనారాయణ ,జామి మంగబాబు, జామి గోవింద తదితరులు పాల్గొన్నారు

# రైతులకు అవసరమైన వరి విత్తనాలు పంపిణీ చేయాలి

### జై అనకాపల్లి సేనా నాయకుడు కొణతాల సీతారాం



అనకాపల్లి : రైతులకు అవసరమైన వరి విత్తనాలు పంపిణీ చేయాలని జై అనకాపల్లి సేనా నాయకుడు కొణతాల సీతారాం డిమాండ్ చేశారు. నారుమళ్లు సిద్ధం చేసుకోవాల్సిన సమయంలో విత్తనాల కోసం రైతులు వెతుక్కునే పరిస్థితులు ప్రభుత్వం కల్పించడం విచారకరమన్నారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ఆరంభం లోనే వరి విత్తనాలు తో రైతన్న కష్టాలు ప్రారంభమయ్యాయి ఆవేదన వ్యక్తం చేశారు. చాలా మంది రైతులు ఆర్ జి ఆర్ విత్తనాలు అడుగుతున్నప్పటికీ సరిపడా సరఫరా లేకపోవడంతో అధికారులు చేతులెత్తేశారని ఆర్‌జిఎల్‌కు బదులు 1061, 1075 విత్తనాలు తీసుకువెళ్లాలని సూచిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 76 వేల క్వింటాళ్ల విత్తనాలు అవసరం కాగా ప్రభుత్వం కేవలం 27, 205 వరి విత్తనాలు కేటాయించడం సమంజసం కాదన్నారు.

మండల పరిధిలోని 7500 ఎకరాల లో వరి ని ఖరీఫ్ సాగు చేస్తారని దీనికి గాను 2250 క్వింటాళ్ల వరి విత్తనం అవసరం కాగా సబ్సిడీపై 800 క్వింటాళ్ల వరి విత్తనాలు ఆయా పీ ఏ సీ ఎస్ ల ద్వారా సరఫరా చేయగల గు తున్నారు అని అన్నారు. దీని లో ఆర్ జి ఎల్ 2537 రకం 430 క్వింటాళ్ల మాత్రమే వచ్చినట్టు రైతులు తెలిపారు అని, రైతు లు ఎక్కువగా ఆర్ జి ఎల్ ను కోరడం తో, విత్తన సరఫరాను ప్రభుత్వం నిలిపివేయడంతో రైతులు ప్రైవేట్ విత్తనాలు వ్యాపారుల నుంచి అధిక ధరకు కొనుగోలు చేస్తున్నారని వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకునే రైతులకు అవసరమైన నాణ్యత కలిగిన విత్తనాల పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

# అనకాపల్లిలో పళ్ల వ్యాపారి హత్య



అనకాపల్లి : పట్టణంలో ఎన్టీఆర్ వైద్యాలయం వద్ద గురువారం హత్య జరిగింది. పళ్లు వ్యాపారం చేస్తున్న మురళీని ఇద్దరు వ్యక్తులు దారుణంగా హత్య చేసారు. పాత కక్షల నేపద్యంలో ఈ హత్య జరిగినట్లు తెలుస్తుంది. అదే ప్రాంతానికి చెందిన గణేష్, రవి అనే ఇద్దరు వ్యక్తులు మురళీని హత్యచేసినట్లు సమాచారం. 2014 లో గణేష్‌పై మురళీ హత్యాయత్నం చేసినట్లు దర్యాప్తులో తేలింది. దానికి బదులుగానే ఈ హత్య జరిగినట్లు తెలుస్తుంది. హత్య జరిగిన విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆసు పత్రికి తరలించారు. నిందితుల కోసం పోలీసులు గాలిస్తు న్నారు. మురళీ కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపి స్తున్నారు. ఇటీవల పది కేసులు మురళీపై అనకాపల్లి పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఉన్నట్లు తెలుస్తుంది.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి అవంతి



భీమునిపట్నం : భీమిలిలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు యువజన సంక్షేమ శాఖ మంత్రి ముత్తంశెట్టి. శ్రీనివాస రావు బీచ్ రోడ్డులో వాకర్స్, మరియు క్రీడాకారుల కోసం 12.30 లక్షల నిధులతో వ్యాయామశాలకు శంకుస్థాపన చేసారు. మరియు 23వ వార్డులో 21.5 లక్షల తో యోగా ఆశ్రమం వెనుక రోడ్లు, కాలువల అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం అక్కడ సమావేశం లో ఆయన మాట్లాడుతూ జగన్ పరిపాలనలో అవినీతి కి పాల్పడినా ఎవరిని వదలనని అవినీతికి పాల్పడితే వారిని ఇంటికే పంపిస్తానని సి ఎం జగన్ అందరికి చెప్పార ని కార్యకర్తలు అందరూ నవ రత్నాలు కార్యక్రమాలను అందరికీ అందించాలని ఆయన తెలియజేశారు పార్టీలకు కులాలకు మతాలకు అతీతంగా కార్యకర్తలు పని చేయా లని తెలిపారు ఇళ్ళ లేని పేద వారికి త్వరలోనే ఇళ్లు నిర్మిస్తామన్నారు స్థానిక జివిఎంసి అధికారులు మండల రెవెన్యూ అధికారులు స్థల సేకరణకు ప్రణాళిక రూపొందంచు కోవాలి అని ఆయన చెప్పారు. స్థలాలు లేనట్లయితే స్థలాలు కొనుగోలు చేసి అయినా పేదలకు ఇళ్ళు కట్టిస్తామన్నా రు ఈ ప్రాంతం లో వాటర్ సమస్య తీర్చమని ప్రజలు కోరితే వెంటనే కమిషనర్ సిహెచ్ గోవిందరావు ని వెంటనే సమస్య పరిష్కారం చెయ్యాలని ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసిల్దార్ త్రినాద్, ఆర్ ఐ రామకృష్ణ, వైసీపీ నాయకులు పెదబాబు, గిరిబాబు, ఏడు కొండలు,ఎస్ కరుణాకర్ రెడ్డి, అల్లిపిల్లి నరసింగరావు, రామసూర ప్పుడు, ఎర్రయ్యా రెడ్డి,గుండాసు మధునాయుడు,ఆర్ ప్రభాకర్ నాయుడు, జీరు వెంకటరెడ్డి, భాస్కర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ లు మైలపల్లి లక్ష్మణరావు,పాసి స్వర్ణలత,ఎ రామునాయుడు జే ప్రసాద్ తఃదితరులు పాల్గొన్నారు.

# సిట్ నివేదికను బయట పెట్టండి

### - సిపిఎం నాయకులు డిమాండ్



దేవరాపల్లి : విశాఖ జిల్లాలో భూ కుంభకోణాలపై సిట్ కమిటి నివేదికను బయిట పెట్టి ,దోషులను కఠినంగా శిక్షించాలని సిపిఎం డిమాండ్ చేసింది .దేవరాపల్లిలోని సి ఐ టి యు కార్యా లయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.వెంకన్న, మండల కార్యదర్శి రాజు మట్లాడారు .జిల్లాలో తెలుగు దేశం హయంలో భూ కుంభకోణాలు పెద్ద ఎత్తున జరిగాయని ఆరోపించారు .దీనిపై అప్పటి ప్రతిపక్ష నేత ,ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డితో పాటు ప్రజా సంఘలు అనేక ఆందోళన కార్యక్రమాలు చేపట్టామన్నారు .ఆ మేరకు గత ప్రభుత్వం సిట్ కమిటి వేయడం జరిగిందని ,దీనిపై ఉన్నత స్థాయి అధికారులు దర్యాప్తు చేసి ప్రభుత్వానికి నివేదికకు సమర్పించిన ఎటువంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. ఈ ప్రభుత్వంలో నేయినా భూ కబ్జాలపై స్పందించి, పేదలకు న్యాయం చేయాలని వారు కోరారు.

## వైయస్ఆర్‌సీపీ
## నూతన కార్యాలయం ప్రారంభం

పెద్దాపురం : స్థానిక బ్యాంకు కాలనీలో పెద్దాపురం వైయస్ ఆర్‌సీపీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. పెద్దా పురం-సామర్లకోట ప్రధాన రహదారి పక్క, పార్టీ కార్యకర్తలందరికి అందుబాటులో వుండే విధంగా కార్యాలయం ఏర్పాటు చేశారు. మాజీ ఎంపీ తోట నరసింహం, నియోజకవర్గ పార్టీ నాయకురాలు తోట వాణి పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. పార్టీ కార్యకర్తలందరికి, అన్ని వేళల అందుబాటులో వుండి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో తోట రాంజీ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

తాళ్లరేవు: భార్యభర్తల మధ్య తరచూ మనస్పర్ధలు రావడంతో ఇంజురం గ్రామానికి చెందిన గిరి పరశురాం (34) అనుమానాస్పద స్థితిలో మృతిచెందినట్లు కోరంగి ఎస్ఐ హరీష్ కుమార్ తెలిపారు. మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇంజురంలో మృతుని కుటుంబం ఇంటివద్ద పోలీసుల జాగిలాలు, క్లూస్ టీమ్‌తో దర్యాప్తు చేపట్టి అనుమానితులు ముగ్గురుని అరెస్టు చేశామన్నారు. ఈ ఘటన తెల్లవారు జామున సుమారు 5 గంటలకు చెందిందన్నారు. మృతుని భార్య బుజ్జి, అక్క నాగేడి లక్ష్మి, బావమరిది నాగేడి యేసులను అనుమానితులుగా గుర్తించామన్నారు. మృతదేహాన్ని కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించామన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. సంఘటనా స్థలంలో రూరల్ సిఐ మురళీకృష్ణ దర్యాప్తు చేపట్టారు.

## వైభవంగా
## శ్రీకాళీకాదేవి ఆలయ వార్షికోత్సవం

### - వేలాదిగా తరలివచ్చిన భక్త జనం



విజయనగరం: స్థానిక దాసన్నపేటలో(ఏనుగుల తోట)శ్రీత్రిశక్తి స్వరూపిణి శ్రీకాళీకాదేవి ఆలయ వార్షికోత్సవాలు గురువారం ఘనంగా జరిగాయి. ఆలయ అర్చకులు రమణమూర్తి పర్యవేక్షణలో రుత్వికులు సుబ్రమణ్యం ఉదయం శ్రీలక్ష్మీగణపతి హెూమం, అష్టద్రవ్యహెూమం, చండీహెూమం, మహాపూర్ణాహుతి నిర్వహించారు. సాయంత్రం మహాకాళీశ్వరస్వామికి మహా కుంభాభిషేకం, పార్వతీపరమేశ్వర కళ్యాణం, జరిగాయి. దాసన్నపేట, జమ్ముునారాయణపురం, బాబామెట్ట ప్తణ ప్రజలు వేలాదిగా తరలి వచ్చారు. విచ్చేసిన భక్తులందరికీ తీర్థప్రాదాలు పెద్దఎత్తున అందజేశారు. ఆలయ కమిటీ అధ్యక్షులు దువ్వ శివరాం, ఆదిబాబు, విసిఆర్ వెంకటరావు, కొండబాబు,నాగుకాళితదితరుల భక్తు సౌకర్యాలను పర్యవేక్షించారు.

## సాధువుల గుడి గోపురం ప్రతిష్ఠ



అనకాపల్లి : పట్టణంలోని అమృత మహంకాళేశ్వర (సాధువుల గుడి) గోపుర ప్రతిష్ట ప్రారంభించారు. దాడి జయవీర్ సారధ్యం కాంద్రేగుల శ్రీరామ్ చేతులమీదుగా జరిగింది. తొలిత గణపతి పూజ, కుంకుమపూజ, మహాంకాళేశ్వరుని రుద్రాభిషేకాలు నిర్వహించారు. గౌరీ సేవా సంఘం అర్చకులు ఆంప్రోలు గోపాల కృష్ణ స్వామి శర్మ, టి. శ్రీనివాస్ సిద్దాంతి శాస్త్రోక్తంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి తన సహాయ, సహకారాలు అందిస్తామని కాంద్రేగుల శ్రీరామ్, ఆలయ కమిటీ పెద్దలకు తెలిపారు. కార్యక్రమంలో బుద్దసాయి, కాంద్రేగుల సుబ్రమణ్యం, బి. రఘు, దాడిబాను, కాంద్రేగుల వెంకటి, సూరిశెట్టిరాజు, సుంకరి వెంకట రామకృష్ణ, మళ్ల జగన్మోహనరావు, కర్రి రామకృష్ణ, ఆలయ కమిటీ పాల్గొన్నారు.

# వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందిస్తాం

## సి.ఎం.డి.గా బాధ్యతలు స్వీకరించిన నాగలక్ష్మిని కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న అధికారులు, సహోద్యోగులు











( మొదటి పేజీ తరువాయి )

విద్యుత్తును అందించేందుకు కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా వ్యవసాయ పంపుసెట్లకు 9 గంటల విద్యుత్తును నిరంతరాయంగా పగటిపూట అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు 80 శాతం ఫీడర్లలో పగటిపూట విద్యుత్తును అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఉభయ గోదావరి జిల్లాలలో మిగిలిన ఫీడర్లలో కూడా పూర్తిస్థాయిలో పగటిపూట విద్యుత్ అందించేందుకు అవసరమైన చర్యలు ఈ మార్చి, 2020 నాటికి పూర్తి చేస్తామన్నారు. విశాఖ సిటిలో ఏర్పాటు చేస్తున్న భూగర్భ విద్యుత్తు కేబుల్ వ్యవస్థ పనులను ప్రజలకు ఇబ్బంది లేకుండా త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. విద్యుత్ సంబంధిత సమస్యలు పరిష్కారం కొరకు టోల్ ఫ్రీ నెంబర్ 1912 కి ఫిర్యాదు చేయాలన్నారు.

సి.ఎం.డి.గా బాధ్యతలు స్వీకరించిన నాగలక్ష్మి సెల్వరాజన్‌కి ఏపిఈపిడిసిఎల్ డైరెక్టర్ (ప్రాజెక్ట్) కె.రాజబపయ్య, చీఫ్ జనరల్ మేనజర్లు, కార్పొరేట్ కార్యాలయ సిబ్బంది, సంస్థ పరిధిలోని ఐదు జిల్లాల నుంచి వచ్చిన ఉద్యోగులు, వివిధ యూనియన్ల, ఉద్యోగ సంఘాల నాయకులు అభినందనలు తెలిపారు.








# దేవీ ఆశ్రమ సింహాద్వారం ప్రారంభం

**మహాద్వారాన్ని దేవీఆశ్రమానికి వితరణ చేసిన హనుమంతు కృష్ణారావు దంపతులు**

**దాతలను ఆశీర్వదించిన పీఠాధిపతి బాలభాస్కర శర్మ**



శ్రీకాకుళం : జిల్లా కుంచాల కురమయ్యపేటలో ఉన్న ఏకోత్తర సహస్ర శ్రీచక్రమేరువుల దేవీ ఆశ్రమానికి సంబందించిన మహాద్వారం నేడు కన్నుల పండుగా ప్రారంభమైంది. దాతలైన హనుమంతు కృష్ణారావు, తులసమ్మలతో ఆశ్రమంలో ప్రత్యేక పూజలు చేశారు. పూజలు అనంతరం జాతీయ రహదారి నుండి ఆశ్రమానికి వెళ్లే దారిలో ఉన్న సింహాద్వారం వద్ద కొబ్బరి కాయకొట్టి హనుమంతు తులసమ్మ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి దేవీఆశ్రమానికి వితరణ చేశారు. అమ్మవారిని ఆశతో కాకుండా ఆసక్తిగా కొలచి అనుకున్నదే తడవ మహాద్వారం సంవత్సరం లోగా నిర్మించి ఆశ్రమానికి వితరణ చేయడం చాలా ఆనందంగా ఉందని పీఠాధిపతి బాలభాస్కరశర్మ అన్నారు. ఇటువంటి దాతలు ఉండడబట్టే దేశంలో ఆధ్యాత్మికత్వం వెల్లివిరుస్తుందని ఈ దంపతులకు అమ్మవారి కృపకటాక్షాలు నిత్యం ఉంటాయన్నారు. ఈ మహాద్వారం నుండి వెయ్యి శ్రీచక్రమేరువుల వద్దకు వచ్చే వారి వెంట అమ్మవారు ఉండి వారిని నిరంతరం రక్షిస్తుందన్నారు. దాత హనుమంతు కృష్ణారావు మాట్లాడుతూ సాక్షాత్తూ అమ్మవారు ఇక్కడ ఉన్నారని అమ్మ అనుజ్ఞ ప్రకారం తనకు మహాద్వారం నిర్మించాలని కోరిక పుట్టిందన్నారు. 1001 శ్రీచక్రమేరువులు ప్రపంచంలో ఎక్కడా లేవు.. శ్రీచక్రం ను స్పర్శించి పూజలు చేయడం ఇక్కడ ఒక్కదగ్గరే ఉందన్నారు. అందు కోసం నాలో పుట్టిన కోరికను వెంటనే పీఠాదిపతిని బాలబాస్కరశర్మను తెలిపి తన ఇచ్ఛను నెరవేర్చాలని కోరినట్లు తెలిపారు. తన ఇచ్ఛను పీఠాదిపతికి చెప్పిన వెంటనే అభిష్టసిద్ధిరస్తూ అంటూ ఆయన ఇచ్చిన ఆశీర్వబలం వల్ల, అమ్మ అనుగ్రహంవలన ఈ సింహాద్వారం నిర్మించడం జరిగిందన్నారు. ఇందులో నా ప్రమేయం ఏమీలేదు.. అంతా అమ్మదయ అమె ఈ పని చేయించుకుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ రుత్వికులు విశ్వనాధశర్మ, శివశర్మ, అనంతశర్మ, శ్రీనుప్రసాద్ శర్మలతోపాటు దాతలైన హనుమంతు కృష్ణారావు, తులసమ్మ వారి కుమారుడు హనుమంతు మురళి, పప్పల రమేష్, పప్పల రాధాకృష్ణ, గోవింద్ లుతోపాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

## దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రికి రోహిత్ అభినందనలు



అన్నవరం : తూర్పు గోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం చైర్మెన్ ఐవి.రోహిత్ గురువారం దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి వెలంపల్లి, శ్రీనివాసరావును మర్యాద పూర్వకముగా కలసి శ్రీ స్వామివారి శేష వస్త్రమును, స్వామివారి చిత్ర పటమును, ప్రసాదమును అందజేసి ప్రత్యేక అభినందనలు తెలియజేసారు.

## హెలెన్ కెల్లర్ జన్మోదినోత్సవ వేడుకలు



యానాం : ఈరోజు ఉమ ఎడ్యుకేషనల్ అండ్ టెక్నికల్ సొసైటీ మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాల నందు హెలెన్ కెల్లర్ జన్మోదినోత్సవ వేడుకలను నిర్వహించినట్టు సంస్థ అడ్వైసర్ నున్న రామకృష్ణ రావు తెలియచేసారు . ఈ కార్యక్రమానికి సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ చింత రామజోగి , లేబర్ ఇన్స్పెక్టర్ మహేంద్ర వర్మ తూనికలు కొలతల ఇన్స్పెక్టర్ జయచంద్రన్ పాల్గొని హెలెన్ కెల్లర్ చిత్రపటానికి జ్యోతి వెలిగించి పూలమాల వేసి పిల్లలచే కేక్ కట్ చేయించి హెలెన్ కెల్లర్ జీవిత విశేషాలను తెలియచేసారు. ముందుగా పాఠశాల ప్రత్యేక ఉపాధ్యాయుడు సుబ్బరాజు గారు మాట్లాడుతూ హెలెన్ కెల్లర్ అమెరికా లో జన్మించి న చెవిటి, మూగ, అంధురాలు అని కఠోర శ్రమతో ఆత్మవిశ్వాసం తో విద్యను అభ్యసించి డిగ్రీ పట్టాను పొంది చేతి స్పర్శ ద్వారా మాట్లాడటం నేర్చుకొని ఒక వక్త గా మారి దివ్యంగుల సంక్షేమం కోసం మరియు మహిళల అభివృద్ధి కోసం పాటుపడ్డారు అని పత్రికా రచనల ద్వారా అవగాహన కల్పించి 39 దేశాలలో పర్యటించి దివ్యంగుల సంక్షేమానికి అండగా నిలిచిన వ్యక్తి అని తెలియచేసారు. వచ్చిన తల్లితండ్రులతో ముఖ్య అతిధులు మాట్లాడుతూ యానాం లో ఉమ ఎడ్యుకేషన ల్ వారు దివ్యంగుల కోసం పాఠశాలను నిర్వహించటం సంతోషకరం అని ఈ అవకాశాన్ని దివ్యంగుల తల్లితండ్రులు ఉపయోగించుకోవాలి అని ఇలాంటి పిల్లలలోనే ఎక్కువ శక్తి సామర్ధ్యాలు ఇమిడి ఉంటాయి అని వాటిని గ్రహించి ప్రోత్సహిస్తే ఉన్నత స్థితిలో ఉంటారూ అని తెలియచేసినరు .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక ఉపాధ్యాయులు, చైల్డ్ లైన్ సిబ్బంది పాల్గొన్నారు.

## రానున్న రోజులలో రాష్ట్రంలో బిజెపి బలపడుతుంది



అచ్యుతాపురం : రానున్న రోజులలో రాష్ట్రంలో బిజెపి బలపడుతుందని బిజెపి జిల్లా అధ్యక్షులు పొనగంటి అప్పారావు అన్నారు .గురవారం మండలంలో ఎర్రవరం గ్రామానికి చెందిన యువకులు బిజెపి లో చేరారు .పార్టిలో చేరినవారికి ఆయన పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు . ఈ కార్యక్రమంలో బిజెపి నాయుకులు గొంతిన భక్తసాయిరాం , మేరుగు కాసుబాబు ,పల్లి రాజబాబు తదితరులు పాల్గొన్నారు .

## ఘనంగా దత్త మణికంఠ విగ్రహ ప్రతిష్ట



యానాం : స్థానిక పెర్రీ రోడ్డులో గల భక్త మణికంఠ ఆలయంలో గురువారం ఉదయం 9:45 నిమిషములకు దత్త మనికంట విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా జరిగింది .ఈ సందర్భంగా ఉదయం నుండి స్వామివారికి హోమాలు ,విశేష పూజలు నిర్వహించారు .విగ్రహ ప్రతిష్ట మహోత్సవము లో ముఖ్యంగా మహిళలు దత్త మణికంఠ స్వామి వారి ఆలయం పై నుండి బోరులు గోపురం నుండి కిందకి వేశారు .మధ్యాహ్నం వేలాది భక్తులకు అన్న సంతర్పణ జరిగింది .ఈనెల 23 నుండి ఈ ఉత్సవాలు ఘనంగా నిర్వహించి 27 విగ్రహ ప్రతిష్ఠ అనంతరం ఉత్సవాలు ఘనంగా ముగిశాయి .కార్యక్రమంలో గురుస్వామి ఆకులు నాగేశ్వరరావు ,కంచర్ల నాగ సత్యనారాయణ మూర్తి ,చెక్క నూకరాజు ,మన్నె వెంకటేశ్వరరావు ,ఆకుల మార్కండేయ రావు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

# విజయనిర్మల పార్థివదేహానికి నివాళులర్పిస్తున్న దృశ్యాలు



వేసి నివాళులర్పించారు. ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం, మురళీ మోహన్ తదితరులు విజయనిర్మల భౌతికకాయానికి శ్రద్ధాంజలి ఘటించారు.

**విజయ నిర్మలకు సీఎం కేసీఆర్ నివాళి**

విలక్షణ నటి, ప్రముఖ దర్శకురాలు విజయ నిర్మల భౌతికకాయానికి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ నివాళులర్పించారు. తెలంగాణ భవన్ నుంచి నేరుగా నానక్‌రామ్‌గూడలోని కృష్ణ నివాసానికి చేరుకున్న కేసీఆర్.. విజయ నిర్మల పార్థివదేహం వద్ద అంజలి ఘటించారు. విజయనిర్మల భౌతికకాయం పక్కనే విషణ్ణవదనంలో ఉన్న కృష్ణను దగ్గరకు తీసుకొని ఓదార్చారు. నరేష్‌తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

విజయనిర్మల హఠాన్మరణం పట్ల సంతాపం తెలిపారు. సుమారు 20 నిమిషాల పాటు ముఖ్యమంత్రి అక్కడే ఉన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వెంట మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, శ్రీనివాస్ గౌడ్‌తో పాటు ఎంపీలు కేకే, సంతోష్ కుమార్, రంజిత్ రెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు ఉన్నారు.

**అలాంటి ప్రతిభావంతురాలిని ఇక చూడలేం - సినీ హీరో చిరంజీవి**

విజయనిర్మలలాంటి ప్రతిభావంతురాలిని ఇప్పట్లో ఇంకెవరినీ చూడలేమని అగ్ర కథానాయకుడు చిరంజీవి అన్నారు. విజయ నిర్మల హఠాన్మరణం తనని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. 'మన తెలుగు పరిశ్రమలో భానుమతిగారి తర్వాత గర్వించదగిన బహుముఖ ప్రజ్ఞాశాలి విజయనిర్మల గారు. తన నటనతో ప్రేక్షకుల హ ృదయాల్లో చెరగని ముద్రవేశారు. బాలనటిగా, కథానాయికగా.. దర్శకురాలిగా, నిర్మాతగా తన ప్రతిభాపాటవాలను చాటారు. అంతటి ప్రతిభావంతురాలిని మనం ఇప్పట్లో ఇంకెవరినీ చూడలేం. క ృష్ణగారికి జీవిత భాగస్వామినిగా ఎప్పుడూ ఆయన పక్కన నిలబడి ఆయనకు చేదోడు వాదోడుగా ఉంటూ తన ధర్మాన్ని నెరవేరుస్తూ వచ్చారు. ఆమె లేని లోటు క ృష్ణ గారికి ఆ కుటుంబానికే కాదు యావత్ తెలుగు చలనచిత్ర పరిశ్రమకి తీరని లోటు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని క ృష్ణగారి కుటుంబానికి ఆత్మస్థైర్యాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నా' అని చిరంజీవి అన్నారు.

మహిళా సాధికారత చాటిన గొప్ప వ్యక్తి - సినీ నటుడు బాలకృష్ణ

"నటిగా, దర్శకురాలిగా, నిర్మాతగా తనదైన ప్రత్యేకతను సంపాదించుకున్న విజయనిర్మల గారు కన్నుమూయడం ఎంతో బాధాకరం. సినీ రంగ పరిశ్రమలో మహిళా సాధికారతను చాటిన అతి కొద్ది మంది మహిళల్లో విజయ నిర్మలగారు ఒకరు. నాన్నగారి 'పాండురంగ మహత్మ్యం'లో క ృష్ణుడిగా నటించారు.

అదే ఆవిడ నటించిన తొలి తెలుగు సినిమా. బాలనటి నుంచి హీరోయిన్‌గా కూడా ఎన్నో గొప్ప చిత్రాల్లో నటించారు. నాన్నగారితో 'మారిన మనిషి', 'పెత్తందార్లు', 'నిండు దంపతులు', 'విచిత్ర కుటుంబం' సినిమాల్లో నటించారు. అలాగే దర్శకురాలిగా 44 చిత్రాలను డైరెక్ట్ చేయడం చాలా గొప్ప విషయం. దర్శకురాలిగా గిన్నిస్ బుక్ రికార్డ్ సాధించి ఎంతో మంది మహిళలకు ఆదర్శంగా నిలిచారు. ఆమె మ ృతి చిత్రసీమకు తీరనిలోటు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను" - నందమూరి బాలకృష్ణ

**అలాంటి వ్యక్తి దూరం కావడం బాధాకరం: పవన్**

ప్రముఖ నటి, దర్శకురాలు విజయ నిర్మల మృతిపట్ల జనసేన అధినేత, సినీనటుడు పవన్ కల్యాణ్ సంతాపం తెలిపారు. హైదరాబాద్‌లోని కృష్ణ నివాసంలో ఉంచిన ఆమె భౌతికకాయానికి నివాళులర్పించిన అనంతరం పవన్ మీడియాతో మాట్లాడారు. విజయనిర్మల మరణ వార్త తననెంతగానో బాధించిందన్నారు. తమ కుటుంబం చెన్నైలో ఉన్నప్పుడు ఆమె ఇంటి ఎదురుగానే ఉండేవాళ్లమని ఈ సందర్భంగా పవన్ గుర్తు చేసుకున్నారు. నరేశ్, ఆయన కుమారుడు నవీన్‌తో తమ ఇంటికి వచ్చి వెళ్తుండేవారనీ..

అప్పటినుంచి ఆ కుటుంబంతో బంధం ఉందన్నారు. కేవలం నటిగానే కాకుండా మహిళా దర్శకురాలిగా ఆమె ఘన విజయాలు సాధించారని కొనియాడారు.

అలాంటి వ్యక్తి దూరం కావడం తనకు బాధ కల్గించిందన్నారు. విజయ నిర్మల కుటుంబ సభ్యులందరికీ తన ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నట్టు పవన్ చెప్పారు.













# విశాఖ పోర్టుకు గ్రీన్ టెక్ అవార్డు



విశాఖపట్నం పోర్టు ట్రస్టు మణిహారంలో మరో కలికితురాయి చేరింది. ఇప్పటికే పచ్చదనం పరిశుభ్రత వంటి అంశాల్లో జాతీయ స్థాయిలో అనేక అవార్డులను పోర్టు సొంతం చేసుకుంది. తాజాగా 19 వ గ్రీన్ టెక్ ఎన్విరాన్ మెంట్ అవార్డ్ 2019 కి గాను విన్నర్ అవార్డును గెలుపొందింది. జులై 11 న ఢిల్లీలో పోర్టు అధికారులకు ఈ అవార్డును కమిటీ అందజేయనుంది. గడచిన నాలుగైదేళ్లుగా విశాఖపట్నం పోర్టు ట్రస్టు కాలుష్య నివారణను తొలి ప్రాధాన్యతగా తీసుకుని కార్యాచరణను కొనసాగిస్తోంది. నగరానికి ఆనుకున్న ఉన్న పోర్టు కావడంతో కాలుష్య నివారణ , పర్యావరణ పరిరక్షణ కోసం అవసరమైన చర్యలను గత నాలుగైదేళ్లుగా నిరంతర ప్రక్రియగా చేపడుతోంది.

**కాలుష్య నివారణ కోసం పోర్టు తీసుకుంటున్న చర్యలు..**

బొగ్గు ఇనుము వంటి కార్గో హ్యాండ్లింగ్ ను పూర్తిగా యాంత్రీకరణ చేయడం కోసం పిపిపి మోడ్ లో 2 వేల కోట్ల రూపాయలు ఇప్పటి వరకూ ఖర్చు చేసింది.

నిల్వ కేంద్రాల చుట్టూ గ్రీన్ బెల్ట్ అభివృద్ధి. మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తోంది.గత మూడేళ్లలో పచ్చ దనాన్ని పెంపొందించేందుకు 10.50 కోట్ల రూపాయలతో ఇప్పటి వరకూ 1 లక్షా 50 వేల మొక్కలను పెంచారు. 2 ఏళ్ల నిర్వహణతో కలిపి పోర్టు పరిసరాల్లో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. ఆంధ్ర ప్రదేశ్ అటవీ శాఖతో కలిసి 2.30 కోట్ల రూపాయలతో 2 లక్షల మొక్కల సంరక్షణ కార్యక్రమాన్ని కనసాగిస్తున్నారు. 10 ఎంఎల్ డి నీటి శుద్ధి ప్లాంట్ ద్వారా పోర్టు కు అవసరమైన నీటి అవసరాలను తీర్చుతున్నారు. పోర్టు పరిసర ప్రాంతాల్లో దుమ్ము ధూళీ ఎగరకుండా నిత్యం ఈ ప్లాంట్ ద్వారా శుద్ధి చేసిన నీటిని రోడ్లపై చిలకరించి కాలుష్య నివారణ చర్యలను కొనసాగిస్తున్నారు. వేసవిలో ధూళి నగరంపైకి విస్తరించకుండా రోజుకు 250 టాంకర్లతో ప్రత్యేకంగా దుమ్మును నివారించేందుకు వినియోగిస్తున్నారు. నిల్వ కేంద్రాల నుంచి దుమ్ము ధూళి నగరంపైకి ఎగర కుండా నిల్వ కేంద్రాల చుట్టూ 24 కోట్ల రూపాయలతో కాన్వేంట్ జంక్షన్ నుంచి హెచ్ 8 జంక్షన్ వరకూ 4.2 కిలోమీటర్ల వరకూ 11.5 మీటర్ల ఎత్తైన గోడను నిర్మించారు. 85 లక్షల వ్యయంతో ట్రక్ టైర్ వాషింగ్ సౌకర్యాన్ని కల్పించారు.బెర్త్ ల వద్ద లోడింగ్ అన్ లోడింగ్ జరుగుతున్న సమయంలో ధూళి ఎగర కుండా 85 లక్షల విలువైన రెండు ఫాగ్ కెనాన్స్ వినియోగిస్తున్నారు.రోడ్డుపై నున్న దుమ్మును ఊడవడానికి స్వీపింగ్ యంత్రాన్ని వినియోగంలోకి తీసుకువచ్చారు.

2016లో సుమారుప 60 కోట్ల రూపాయలతో 10 ఎం డబ్ల్యూ సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణం..190 కేవీ రూఫ్ టాప్ సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటు . దీని ద్వారా ఉత్పత్తి అయ్యే 12 మిలియన్ యూనిట్ల విద్యుత్ లో 7.40 మిలియన్ యూనిట్ల విద్యుత్ ను పోర్టు తన సొంత అవసరాలకు వినియోగించుకోవడమే కాకుండా మిగిలిన విద్యుత్ ను గ్రిడ్ కు అనుసంధానం చేసి తద్వారా ఆదాయాన్ని సైతం పొందుతోంది. సోలార్ విద్యుత్ ఉత్పత్తితో పోర్టు తనకు కావలసిన 100 శాతం విద్యుత్ ను వినియోగించుకుంటోంది.

విశాఖపట్నం పోర్టు ట్రస్టు పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణకు చేసిన కృషికి గుర్తింపుగా.. దేశంలోని అన్ని మేజర్ పోర్టులలో రెండవ పరిశుద్ధ పోర్టుగా వరుసగా 2016-17, 2017-18 మరియు 2018-19 సంవత్సరాల్లో అవార్డులను పొందింది. 18వ యాన్యువల్ గ్రీన్ టెక్ పర్యావరణ అవార్డులలో 2018 కి గాను ప్లాటినం అవార్డును విశాఖపట్నం పోర్టు ట్రస్టు సొంతం చేసుకుంది. 19వ యాన్యువర్ గ్రీన్ టెక్ పర్యావరణ అవార్డు 2019 గాను గోల్డేన్ అవార్డును విశాఖపట్నం పోర్టు ట్రస్టు సొంతం చేసుకుంది.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన ఏపి గ్రీన్ టెక్ అవార్డ్ 2018లో పరిశ్రమల కేటగిరిలో విశాఖపట్నం పోర్టు మొధటి స్థానాన్ని కైవసం చేసుకుంది.





**శ్రీ పి.ఎల్. హరనాధ్, డిప్యూటీ చైర్మన్, విశాఖపట్నం పోర్టు ట్రస్టు**

19వ యాన్యువల్ గ్రీన్ టెక్ ఎన్విరాన్ మెంట్ అవార్డ్ 2019లో విన్నర్ గా నిలవడం సంతోషంగా ఉంది. ఇందుకోసం కృషి చేసిన పోర్టు పర్యావరణ విభాగం అధికారులకు శుభాకాంక్షలు. వరుసగా మూడు సార్లు విశాఖపోర్టు ఈ ఘనతను సాధించడం సంతోషం. కాలుష్య నివారణకు పోర్టు కట్టుబడి ఉంది అనడానికి ఈ అవార్డులే నిదర్శనం. పోర్టు పరిధిలో గాలి కాలుష్యాన్ని తగ్గించడానికి అవసరమైన అన్ని చర్యలను పోర్టు తీసుకుంటోంది. భవిష్యత్తులో కూడా కాలుష్య నివారణకు అందుబాటులో ఉన్న అత్యాధునిక విధానాలను వినియోగించుకునే అంశాలను పరిశీలిస్తున్నాము.....

# జగన్ రాకతో బాబు క్లీన్‌స్వీప్

- విశాఖలో బొత్సకు ఘనస్వాగతం
- భారీ కటౌట్‌లు, గజమాలలు, పుష్ప వర్షం
- పురపాలక మంత్రికి ఘన స్వాగతం

విశాఖపట్నంః ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గెలుపుతో గత ప్రభుత్వమయిన తెలుగుదేశం పార్టీని క్లీన్ స్వీప్ చేసి అఖండ విజయాన్ని సాధించిన విషయం సాధించింది. చంద్రబాబు నాయుడు చేసిన అవినీతి కార్యక్రమాలే ఆయన పార్టీని తుడిచిపెట్టేశాయని అన్నారు. పాదయాత్రలో జగన్ ఇచ్చిన హామీలకు కట్టుబడి పరిపాలన చేస్తున్నారని, అధికారంలోకి రాగానే ఆ హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయి సంస్కరణలు చేపట్టి పార్టీకి సుస్థిర స్థానాన్ని కల్పిస్తున్న మహా నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని రాష్ట్ర మునిసిపల్ శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. గురువారం విశాఖ విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు అభిమానులు అఖండ స్వాగతం పలికారు. గజమాలలు, పుష్పవర్షం కురిపించి తమ అబిమానాన్ని చాటుకున్నారు. అక్కడి నుండి నేరుగా రోడ్డు మార్గంగుండా విజయనగరం చేరుకున్నారు. మంత్రి బొత్సకు స్వాగతం పలికిన వారిలో అవంతి శ్రీనివాసరావు, బూడి ముత్యాలనాయుడు, విజయనగరం పార్లమెంటు సభ్యుడు బెల్లాన చంద్రశేఖర్, వంశీకృష్ణ శ్రీనివాస్, బెహరా భాస్కర్, చిన్న అప్పలనాయుడు, పాయకరావుపేట శాసనసభ్యుడు గొల్లబాబూరావు, కరణం ధర్మశ్రీ, గుడివాడ అమర్‌నాథ్, తిప్పల నాగిరెడ్డి, అన్నంరెడ్డి అదీప్‌రాజ్, పెట్ల ఉమాగణేష్, కలిదిండి శ్రీనివాస్, ద్రోణంరాజు శ్రీనివాసరావు, కేకే రాజు, అక్కరమాని విజయనిర్మల, మాజీ కార్పొరేటర్ రాజు, కొయ్య ప్రసాదరెడ్డి, రవిరెడ్డి, పక్కి దివాకర్, కోలా గురువులు, గిరికిన గౌరి, పార్టీ నాయకులు, మహిళా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





***విజయనగరంలో..***

రాష్ట్ర పురపాలక, పట్టణాభి వృద్ధి శాఖల మంత్రిగా బాధ్యతలు స్వీకరించి తదుపరి జిల్లాకు తొలిసారిగా గురువారం వచ్చిన బొత్స సత్యనారాయణకు జిల్లా కేంద్రంలో ఘనస్వాగతం లభించింది.

జిల్లా సరిహద్దుల్లోనే భారీ స్థాయిలో కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, శ్రేయోభిలాషులు తనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కేంద్రంలో జెడ్పీ అతిధిగృహం చేరుకున్నారు. మంత్రికి ఉప ముఖ్యమంత్రి పాముల పుష్పశ్రీవాణి, ఎమ్మెల్యేలు సంబంగి చినప్పలనాయుడు, కోలగట్ల వీరబధ్రస్వామి, పీడిక రాజన్న దొర, బొత్స అప్పల నరసయ్య , అవనాపు విక్రమ్, అవనాపు విజయ్, జిల్లా కలెక్టర్ డా.ఎం.హరిజవ హర్‌లాల్, ఎస్పీ రాజకుమారి, పార్వతీపురం సబ్ కలెక్టర్ టి.ఎస్.చేతన్, జాయింట్ కలెక్టర్-2 జె.సీతా రామారావు, డిఆర్ఓ జె.వెంకటరావు తదితరులు న్నారు.

కాగా పట్టణంలో పలుచోట్ల భారీ కటౌట్లు ఏర్పాటు చేశారు.

40 అడుగుల కటౌట్‌ను పార్టీ అభిమాని కార్యకర్త ఒమ్మి శ్రీను ఏర్పాటు చేయగా పలువురు ఆసక్తిగా తిలకించారు. మొదటి సారిగా ఇంత పెద్ద కటౌట్ ఏర్పాటు చేసి పార్టీ శ్రేణుల అభిమానాన్ని ఒమ్మి శ్రీను పొందారు. వారిలో కొత్త ఉత్సాహాన్ని నింపారు.

# ఘనంగా శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి పండగ

## అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ కార్పొరేటర్ సనపల సీతారామాంజనేయులు



మాధవధారః గ్రేటర్ విశాఖ 39వ వార్డు సీతన్న గార్డెన్స్‌లో కొలువైయున్న శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి పండగ మహోత్సవం సందర్భంగా ఉదయం నుండి ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త సనపల సీతారామాంజనేయులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ మహోత్సవాన్ని మాధవ యువజన సమాజం ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం భక్తులు అమ్మవారికి పూజలు నిర్వహించి తమ మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. తరువాత పండగలో భక్తులకు తీర్ధ ప్రసాదాలు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో కుంచుమాంబ పండగ కమిటీ చైర్మన్ సనపల బంగార్రాజు, కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# ఘోర ప్రమాదం

***11మంది విద్యార్థుల దుర్మరణం***

శ్రీనగర్: జమ్ముూకశ్మీర్‌లోని షోపియాన్ జిల్లాలో గురువారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. విద్యార్థులతో వెళుతున్న ఓ మినీ బస్సు లోయలో పడిన ఘటనలో 11 మంది మృతిచెందారు. వీరిలో 9మంది విద్యార్థినులు ఉన్నారు. మరో ఏడుగురు గాయపడ్డారు.

పూంఛ్‌లోని ఓ కంప్యూటర్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన విద్యార్థులతో బయల్దేరిన మినీ బస్సు పీర్‌కిగలీ ప్రాంతంలో లోయలో పడింది. దీంతో 11 మంది అక్కడికక్కడే మృతిచెందగా.. గాయపడిన వారిని షోపియాన్ ఆస్పత్రికి తరలించారు.

ప్రమాద ఘటనపై జమ్ముకశ్మీర్ గవర్నర్ సత్యపాల్ మాలిక్ దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు చొప్పున పరిహారం ప్రకటించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యసదుపాయం అందించాలని అధికారులను ఆదేశించారు.

# హైదరాబాద్‌కు జగన్.. నేడు కేసీఆర్‌తో భేటీ

## ఉమ్మడి అంశాలపై కీలక చర్చ



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి హైదరాబాద్ బయల్దేరారు.

తాడేపల్లిలోని తన నివాసంలో విద్యాశాఖ అధికారులతో సమీక్ష తర్వాత పలువురు మంత్రులతో కలిసి సీఎం భాగ్యనగరానికి పయనమయ్యారు.

శుక్రవారం తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో జగన్ ప్రగతిభవన్‌లో భేటీ కానున్నారు. విభజన చట్టంలోని ఉమ్మడి అంశాలపై ఇద్దరు సీఎంలూ చర్చించనున్నారు. వివాదాస్పద అంశాలు, నదీ జలాల పంపకం, ఇతర అంశాలపైనా చర్చించే అవకాశం ఉంది.

# అప్పన్నను దర్శించుకున్న నూతన పోలీస్ కమీషనర్ ఆర్ కె మీనా ఐపీఎస్



సింహాచలం : శ్రీవరాహలక్ష్మీనర సింహస్వామివారిని విశాఖ నూతన పోలీస్ కమీషనర్ ఆర్ కె మీనా ఐ పీ ఎస్ గురువారం నాడు దర్శించుకున్నారు . సింహగిరికి చేరుకున్న వీరికి ఆలయ అధికారులు సంప్రదాయం ప్రకారం స్వాగతం పలుకగా .బేడా ప్రదిక్షణ కప్పస్థంబ ఆలింగనం అనంతరం అంతరాల యంలో అర్చకస్వాములు వీరి గోత్రనామ ములతో ప్రత్యేక అర్చనలు చేసారు . అనంతరం లక్ష్మీ అమ్మవారి దర్శనం చేసుకున్నవీరికి ఆలయ వైదికులు వేద అశీర్వచనం పలుకగా ఆలయ ఏ ఈ ఓ ఆర్ వి ఎస్ ప్రసాద్ గారు వీరికి స్వామివారి చిత్రపటం ప్రసాదములు అందజేశారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ నేడు విశాఖ పోలీస్ కమీషనర్ గా బాధ్యతలు తీసుకుంటున్న సంధర్భంగా స్వామి వారి దర్శనార్ధం వచ్చానని ముఖ్యమంత్రి గారు చెప్పినట్టుగా లా అండ్ ఆర్డర్ సక్రమంగా అమలుచేస్తామని ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేస్తూ ప్రజలకు మా సేవలు అందిస్తామని అయన తెలిపారు.

# హోదాపై తప్పుదోవ పట్టించొద్దు : పురందేశ్వరి



రాజమహేంద్రవరం : ప్రత్యేక హోదా ముగిసిన అధ్యాయమని.. ఈ అంశంపై సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని భాజపా నేత, కేంద్ర మాజీ మంత్రి దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా విషయంలో తెదేపా అధినేత చంద్రబాబు చేసిన పొరపాటే జగన్ చేయవద్దని ఆమె హితవు పలికారు.

ఈ విషయంలో ప్రజల తిరస్కారంతో ఇప్పటికే తెదేపా మథనపడు తోందన్నారు.

తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో భాజపా సభ్యత్వ సన్నాహక సమావేశంలో పాల్గొన్న సందర్భంగా పురందేశ్వరి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అందించే సహకారాన్ని జగన్ అందిపుచ్చుకోవాలని సూచించారు. అమరావతిలోని ప్రజావేదిక కూల్చివేత సరికాదని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రత్యేక హోదాకు సమానమైన ప్యాకేజీ ఇస్తామని భాజపా తొలినుంచీ చెబుతోందన్నారు. ఇప్పటికైనా ప్రజలను తప్పదోవ పట్టించకుండా రాష్ట్రాభివృద్ధిపై కేంద్రంతో చర్చించి నిధులు రాబట్టుకోవాలని పురందేశ్వరి సూచించారు.

# మీ తండ్రివల్లే కాలేదు.. మీరేం చేస్తారు : లోకేశ్

అమరావతి: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ట్విటర్ వేదికగా ముఖ్యమంత్రి జగన్‌పై విమర్శలు సంధించారు. జగన్ తండ్రి దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ... తన తండ్రి చంద్రబాబుపై గతంలో 26 కమిటీలు వేసి అవినీతి ముద్ర వేసేందుకు ప్రయత్నించారని లోకేశ్ ట్విటర్‌లో దుయ్య బట్టారు. ఇప్పుడు జగన్ కూడా అదేపనిలో ఉన్నారని ధ్వజమెత్తారు. చంద్రబాబుపై అవినీతి మరక అంటించడం మీ తండ్రివల్లే కాలేదు... ఇప్పుడు మీ తరం కాదు అంటూ ట్విటర్‌లో పోస్టు చేశారు. అక్రమాస్తుల కేసులో లెక్కకు మించి ఛార్జిషీట్లు ఉండడాన్ని జగన్ గుర్తించాలని హితవు పలికారు. నిందితుడిగా జగన్ జైలులో ఉండి వచ్చారని, అలాంటి వ్యక్తి నీతి, నిజాయితీ గురించి మాట్లాడటం ఏమీ బాగోలేదంటూ ఎద్దేవా చేశారు. వంశధార ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి వేసిన విచారణ కమిటీ.. రూపాయి అవినీతి జరగలేదని నివేదిక ఇచ్చిందని, పోలవరంపై తెదేపా హయాంలో పంపిన అంచనాలన్నింటికీ కేంద్రం ఆమోదం తెలిపిందని వెల్లడించారు. అందరూ తనలా అవినీతిపరులని ముద్రవేయాలనుకుంటున్న జగన్ కల..కలగానే మిగిలిపోతుందన్నారు.




# పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దాలి

- సిఐఐ ఇండస్ట్రీ-ఇనిస్టిట్యూట్ మెంటారింగ్ నిర్వహణ
- ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు




పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. గురువారం సాయంత్రం ఏయూ సెనేట్ మందిరంలో కాన్ఫిడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ(సిఐఐ) నిర్వహించిన ఇండస్ట్రీ-ఇనిస్టిట్యూట్ మెంటారింగ్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధ్యాపకులు పరిశ్రమల్లో జరుగుతున్న మార్పులు, అభివృద్ధిని ఆకళింపు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రెండు రోజుల క్రితం తాను స్వీడన్‌లో బిటిహెచ్ వర్సిటీని సందర్శించానని, అక్కడ 40 సంస్థల కార్యాలయాలు వర్సిటీలో ఉన్నాయన్నారు. విదేశాలలో విద్యాసంస్థలతో, పరిశ్రమల అనుసంధానం అధికంగా ఉందనడానికి ఉదాహరణగా నిలుస్తుందన్నారు. సిఐఐ విశాఖపట్నం జోన్ చైర్మన్ కె.వి.వి రాజు మాట్లాడుతూ విద్యా సంస్థలు విద్యార్థులను జ్ఞానవంతులుగా తీర్చిదిద్దే వేదికలుగా నిలుస్తున్నాయన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు వైఖరులు ఎంతో ప్రధానమని, వారు తమ బాధ్యతలను విస్మరించరాదన్నారు. మారుతున్న కాలానికి, పరిస్థితులకు, వ్యాపార విధానాలకు, పోటీ తత్వానికి అనుగుణంగా అవసరమైన నైపుణ్యాలను విద్యార్థులను కలిగి ఉండటం ఎంతో అవసరమన్నారు. దీనికోసం ప్రత్యేక ప్రణాళికలను తీర్చిదిద్ది అమలు చేయడం జరుగుతుందన్నారు. నెలలో 20 మంది విద్యార్థులకు ఒక పరిశ్రమను సందర్శించి, ప్రత్యక్ష జ్ఞానాన్ని పొందే దిశగా పనిచేయాల్సి ఉందన్నారు. విద్యా సంస్థల్లో పనిచేసే అధ్యాపకులు వారం రోజులు పరిశ్రమల్లో ప్రయోగశాలలు, ప్రొడక్షన్ విభాగాలలో ప్రత్యక్షంగా జ్ఞానాన్ని పొందడం వలన విద్యార్థులను భవిష్యత్ తరాలకు అనుగుణంగా తీర్చిదిద్దే ప్రక్రియ సులభమతువుతుందన్నారు. పరిశ్రమల నిపుణులు నెలలో ఒక రోజు విద్యాసంస్థలను సందర్శించి తమ అనుభవాలు వారితో పంచుకోవడం, వారిలో స్ఫూర్తిని నింపడం చేయాలని కోరారు. దీనిపై ఒక స్పష్టమైన ప్రణాళికతను తయారు చేసి అమలు చేసే ఆలోచన ఉందన్నారు.

సిఐఐ ఆంధ్రప్రదేశ్ ఇమీడియట్ పాస్ట్ చైర్మన్ అర్.వి.ఎస్ రుద్రరాజు మాట్లాడుతూ పరిశ్రమలను, విద్యా సంస్థలను అనుసంధానం చేసే ప్రక్రియను సిఐఐ చాలా కాలంగా చేస్తోందని, భవిష్యత్తులో సైతం కొనసాగిస్తుందన్నారు. కళాశాలల్లో అందించే పుస్తక జ్ఞానం పరిపోదన్నారు. విద్యాభ్యాసంలో ఆరునెలల కాలాన్ని ప్రత్యక్ష జ్ఞానాన్ని పొందడానికి కేటాయించడం ఎంతో అవసరమన్నారు. నేడు విద్యార్థులకు శిక్షణ అందించి, ఉపాధి కల్పించే సమయం సంస్థలకు లేదన్నారు. ఐఐఎం విశాఖపట్నం సంచాలకులు ఆచార్య ఎం.చంద్రశేఖర్ మాట్లాడుతూ క్రమశిక్షణ, వైఖరులు విద్యార్థి జీవనాన్ని ఎంతో ప్రభావితం చేస్తాయాన్నరు. క్రమశిక్షణాయుతంగా పనిచేసే తత్వం కలిగి ఉండలం ప్రధానమన్నారు. ముందుగా నగరం చుట్టుపక్కల ఉన్న పరిశ్రమల అవసరాలను తెలుసుకునే ప్రయత్నం జరగాలన్నారు. ప్రత్యక్ష అనుభవ పూర్వక విద్యను అందించాలన్నారు. సిఐఐ సూచించిన పలు సూచనలు ఆమోదయోగ్యంగా, విద్యార్థులకు ఉపయుక్తంగా నిలుస్తాయన్నారు.



Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com